Published from Kakinada

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



తలకాయలు తీసే జగన్ కు తాటికాయ చూస్తే భయం వేస్తోందా?

కాకినాడ KAKINADA | సంపుటి:01 | సంచిక:148 | బుధవారం | జూన్ 25, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.148 | Wednesday | 25 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# అమరావతిలో మలివిడత భూసమీకరణపై కేబినెట్‌లో చర్చ ..42 అంశాలకు ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా 42 అంశాలకు ఆమోదం తెలిపారు. అజెండా అంశాల అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. రాజధాని అమరావతిలో చేపడు తున్న మలివిడత భూ సమీకరణ పై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. తొలి విడత భూ సమీకరణకు వర్తిం చిన నిబంధనలే మలివిడత భూ సమీకరణకు వర్తింప చేయాలని నిర్ణయించారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలు ఇన్‌చార్జ్ మంత్రి నేతృత్వంలో జిల్లా స్థాయిలో నిర్వహించా లని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయి లో కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఏడాది లోగా అన్ని రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు మరోసారి తేల్చి చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఉంటే ఎన్నిసార్లైనా తనతో మాట్లాడొచ్చు అని స్పష్టం చేశారు. సాంకేతిక





సమస్యల సాకుతో సమస్య దాటవేత ధోరణి సరికాదన్నారు. రెవెన్యూ సమ స్యలపై తాను తరచూ అడుగు తూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజ యాలు ఎమ్మెల్యేలు జూలై 1నుంచి ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ప్రతీ నియోజవర్గ కేంద్రంతో పాటు మండలంలో అన్న కాంటీన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాంటీన్ల నిర్వహణ, పర్యవేక్షణ, విరాళాలకు ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.



## బెజవాడ బేబీ బాగోతం బట్టబయలు అవుతుందా...?

ఆడ జన్మకే అసహ్యం పుట్టేలా
మొదట ప్రేమ ఆపై పెళ్ళిళ్లంటూ
పలుకులు..
ఒకడు ఉండగా మరొకరితో
రహస్య సరస సల్లాపాలు..
వయస్సు తో సంబంధం లేదు ..
వయ్యారాల కోసం ఎవడైనా సరే...
వాడుకోవడం వదిలివేయడం
వెన్నతో పెట్టిన విద్య...
మాటలు చుస్తే మాయలో పడని
వాడుండడు..
చేష్టలు చూశాక చావు బ్రతుకులో
కొట్టుమిట్టాడాల్సిందే..
కారు కోసం ఒకడు..షికారు కోసం
ఒకడు..చిత్రాల కోసం ఇంకొకడు..
మామిడి తోటలోని ఇంటిలో
మాయ వేషాలు..
అవర్ ప్యాలస్,లోటస్,స్వర్ణ ప్యాలస్
బాపట్ల బీచ్ ఇలా..
తల్లే దగ్గరుండి తల దిండు
అందిస్తుంటే...
అసలు మొగుడికి అనుమానం
రాకుండా..
అల్లుడికి అత్తె అబద్ధపు కూతలు
కూస్తూ..
కాసుల కోసం కన్న కూతురి
కాపురాన్ని కూల్చిన కసాయి తల్లి...
క్వార్టర్ కోసం కట్టుకున్న భార్య,
కూతురుకి కాపలాగా ఉండే ఓ
తండ్రి...
పోలీసులుకీ కూడా అంతుచిక్కని వైనం...
మొసపోయిన వారు
చనిపోయారు..చనిపోబోయారు...
పిర్యాదివ్వడానికి కూడా అసహ్యం
చుకుంటున్న వైనం..
ఈ క్రైం కథ ఎప్పుడు కంచికి
చేరుతుందో..
ఎవరీ బెజవాడ బేబీ.. ఎవరి
బ్రతుకులు ఛిద్రం అయ్యాయి..అవ్వ
బోతున్నాయి...

పూర్తి వివరాలు మీ ప్రజాభూమిలో త్వరలో

## తల్లికి అస్వస్థత... కేబినెట్ మీటింగ్ నుంచి మధ్యలోనే హుటాహుటిన హైదరాబాద్ కు బయల్దేరిన పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



కేబినెట్ సమావేశం నుంచి ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మధ్యలోనే వెళ్లిపోయారు. తన తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారన్న సమాచారం అందడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్‌కు బయల్దేరారు. ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి పవన్ కూడా హాజరయ్యారు. సుమారు గంటన్నర పాటు సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. సమావేశం జరుగు తుండగా, హైదరాబాద్‌లో ఉంటున్న ఆయన తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైనట్టు పవన్ కు సమాచారం అందింది. దీంతో వెంటనే ఆయన ముఖ్యమంత్రికి ఈ విషయం తెలిపారు. పరిస్థితిని వివరించి, ఆయన అనుమతి తీసుకున్న అనంతరం పవన్ కేబినెట్ సమావేశం నుంచి బయటకు వచ్చి నేరుగా గన్నవరం ఎయిర్ పోర్టుకు పయనమయ్యారు.పవన్ వెళ్లిపోయిన తర్వాత మిగిలిన మంత్రులతో కేబినెట్ సమావేశం యథావిధిగా కొనసాగింది.

## బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే .. మంత్రి లోకేశ్ ఆగ్రహం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై శ్యామ్ అనే వ్యక్తి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పెట్టిన ట్వీట్‌కు మంత్రి లోకేశ్ స్పందించారు. రాష్ట్రంలో సోమవారం జరిగిన వైఎస్సార్సీపీ యువత పోరుకు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పెదపెంకి ఎంపీపీ స్కూల్ విద్యార్థులను బలవంతంగా ధర్నాకు తీసుకెళ్లారు. స్కూల్ యూని ఫామ్‌లో ఉన్న విద్యార్థులతో కలెక్టరేట్ వద్ద నిరసన చేయించారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు: కార్యక్రమం అనంతరం విద్యార్థులు తిరిగి వస్తుండగా ప్రమాదంలో గాయపడి ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉందని శ్యామ్ తెలిపారు. పిల్లలను ధర్నాకు తీసుకెళ్తుంటే అనుమ తించిన ఎంఈవో, హెచ్‌ఎంలపై చర్యలు తీసుకోవాలని లోకేశ్‌ను ట్యాగ్ చేస్తూ శ్యామ్ ట్వీట్ చేశారు. ఈ విషయాన్ని శ్యామ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఘటన చాలా దారుణం, నేరం అని స్పందించిన మంత్రి లోకేశ్ అత్యవసరంగా విచారించి నివేదిక ఇవ్వాలని అధికారు లను ఆదేశించారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీల స్వప్రయోజనాల కోసం పాఠశాలల జోలికి పోవద్దని మంత్రి హెచ్చరించారు.

## వైసీపీ అధినేత జగన్‌పై మరో కేసు నమోదు



**గుంటూరు మిర్చి యార్డు పర్యటన వివాదం**
**ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, అనుమతి లేకుండా ప్రసంగించారని ఆరోపణ**
**జగన్‌తో పాటు అంబటి, మరికొందరు వైసీపీ నేతలపైనా కేసు**
**41ఏ నోటీసులు జారీ చేసిన నల్లపాడు పోలీసులు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పై మరో పోలీసు కేసు నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు మిర్చి యార్డులో ఆయన జరిపిన పర్యటనకు సంబంధించి ఈ కేసు దాఖలైంది. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులో ఉండగా, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.పూర్తి వివరాల్లోకి వెళితే... ఫిబ్రవరి 19న మిర్చి రైతులను పరామర్శించేందుకు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు.

అయితే, ఆ సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, వైసీపీ నేతలు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా యార్డుకు వచ్చి హడావుడి చేశారని ఆరోపణలున్నాయి. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ ప్రాంగణమైన మిర్చి యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ ఘటన నేపథ్యంలో జగన్‌తో పాటు మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ ఇప్పటికే సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. పోలీసులు పిలిచినప్పుడు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో సూచించారు.కాగా, పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలోనూ జగన్‌పై కేసు నమోదైన విషయం విదితమే. తాజాగా గుంటూరు మిర్చి యార్డు ఘటనతో ఆయనపై మరో కేసు నమోదైనట్లయింది.

## ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచానికి చెప్పాం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ఉగ్రవాదంపై భారతదేశం అనుసరిస్తున్న కఠిన విధానాన్ని ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి స్పష్టం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ ప్రయోజనాల కోసం తమ ప్రభుత్వం కచ్చితంగా తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.మహాత్మా గాంధీ, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త శ్రీ నారాయణ గురుల శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన భారత తయారీ ఆయుధాల గురిం చి మాట్లాడారు. భారత్-పాక్ ఘర్షణల సమయంలో ఇండియన్ మేడ్ ఆయుధాలు తమ ప్రభావాన్ని చూపించాయని పేర్కొన్నారు. అయితే ఆయన పాకిస్థాన్ పేరును ఎక్కడా ఎత్తలేదు. పహల్గాంలో మారణహోమం సృష్టించిన ఉగ్రవా దుల గురించి చెబుతూ, 'భారతీయుల రక్తాన్ని చిందించిన ఉగ్రవా దులు ఎక్కడా దాక్కున్నా, అవి వారికి ఏమాత్రం



సురక్షితం కాదని మేము నిరూపించాం' అని ప్రధాని మోదీ అన్నారు.నారాయణగురు శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, 'ఎలాంటి వివక్షతలు లేని బలమైన భారతదేశాన్ని కోరుకున్న గౌరవీయులైన వ్యక్తుల ఆదర్శాలపై తమ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. గత 11 ఏళ్లుగా తమ ప్రభుత్వం భారతదేశాన్ని సామాజిక, ఆర్థిక, రక్షణ రంగాల్లో బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని మోదీ పేర్కొ న్నారు. భారతదేశం తన రక్షణ అవ సరాల కోసం విదేశాలపై ఆధారపడడం క్ర మంగా తగ్గుతోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ స్వయంగా తన దేశీయంగా ఆయు ధాలు తయారు చేస్తూ రక్షణ రంగంలో ఆత్మని ర్భర్‌గా మారుతోందని ఆయన స్పష్టం చేశా రు. 'పహల్గామ్ లో ఉగ్రవా దులు మారణ హోమం సృష్టించిన తరువాత, భారత్ ఆప రేషన్ సిందూర్ ప్రారంభించింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్ర స్థావరాలపై ఖచ్చితమైన దాడులు చేసింది.

మిగతా 2లో

## డ్రగ్స్ కేసులో నటుడు శ్రీరామ్‌కు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ

చెన్నైలో డ్రగ్స్ కేసులో ప్రముఖ నటుడు శ్రీరామ్ అరెస్ట్

శ్రీరామ్ నుంచి కొకైన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు



జులై 7 వరకు రిమాండ్ విధించిన ఎగ్మోర్ కోర్టు

## సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్

**చంద్రబాబుకే నాలుక మందం**
**డబుల్ ఇంజన్ కాదు..ట్రబుల్ ఇంజన్**
**గుండె మీద చెయ్యి వేసుకొని చంద్రబాబు సమాధానం చెప్పాలి**
**ఎన్నికల ముందు మహిళా శక్తి పథకాన్ని P4 లో కలుపుతం అని ఎందుకు చెప్పలేదు ?**
**మానవత్వం గురించి జగన్ కి మాట్లాడే హక్కు లేదు**



**జగన్ గురించి మాట్లాడటం నా అజెండా కాదు**
**5 ఏళ్లు మద్యం కుంభకోణం చేసి.. ఇప్పుడు జనాల మధ్యకు రావడం విడూరం**
**ఉనికి కోసం బలప్రదర్శనలు చేస్తున్నారు**

**పోరాటాలు చేసే నాకు అనుమతి ఇవ్వరు..?**
**టైర్ల కింద తొక్కుకుంటూ పోయే వాళ్ళకు అన్ని అనుమతులు ఇస్తారు**
**కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిలా**

ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు

రాష్ట్రంలో టీడీపీ,జనసేన, వైసీపీ మూడు బీజేపీ పార్టీలేనని కాంగ్రెస్ పార్టీ చీఫ్ షర్మిల మండి పడ్డారు. మంగళవారం ఆమె నెల్లూరు పర్యటన లో మాట్లా డుత"-ఒకరిది సక్రమ పొత్తు, మరొకరిది అక్రమ పొత్తు. అధికారంలో ఉన్న

మిగతా 2లో

2 బుధవారం జూన్ 25 2025

ప్రజాభూమి

## ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాలతో చేశారు?: ఈటల

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎవరి ఆదేశాల మేరకు ఫోన్లను ట్యాపింగ్ చేశారో స్పష్టం చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి నేడు సిట్ ముందు హాజరై ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.అనంతరం ఈటల మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, గతంలో తన ఫోన్‌ను అనేక సందర్భాల్లో ట్యాప్ చేశారని ఆరోపించారు. "నేను హుజూరాబాద్‌లో పోటీ చేసినప్పుడు, 2023లో గజ్వేల్‌లో ఎన్నికల బరిలో నిలిచినప్పుడు అత్యంత దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్‌ను ట్యాప్ చేశారు. అంతేకాకుండా, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మేం ఎవరితో సంభాషిస్తున్నాం, ఎలాంటి వ్యూహాలు రచిస్తున్నామనేది కూడా ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణలను సైతం కాల్ డేటాలో పొందుపరిచారు. ధైర్యంగా ఎదుర్కోలేనివారే ఇలాంటి చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడతారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభాకర్ రావు నియామకంపై కూడా ఈటల రాజేందర్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. "ప్రభాకర్ రావు ఐపీఎస్ అధికారి కాకపోయినా, నిబంధనలకు విరుద్ధంగా ఆయనను ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. ఒక విశ్రాంత అధికారిని కీలకమైన పదవిలో అక్రమంగా కొనసాగించారు. మార్గదర్శకాలన్నింటినీ తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటిది. ఈ వ్యవహారంలో కేవలం రాజకీయ నాయకులే కాకుండా, జడ్జిలు, మంత్రులు, పార్టీల ముఖ్య నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు" అని ఆయన ఆరోపించారు.

# సంపాదకీయం

## యాంటీబయాటిక్స్‌కు ప్రత్యామ్నాయం దొరికింది!



ప్రపంచవ్యాప్తంగా యాంటీబయాటిక్ మందులు పనిచేయక పోవడం (యాంటీబయాటిక్ రెసిస్టెన్స్) పెను సవాలుగా మారుతున్న తరుణంలో ఆస్ట్రేలియా పరిశోధకులు శుభవార్త అందించారు. అక్కడి స్థానిక పురుగు తేనెటీగలు (స్టింగ్లెస్ బీస్) ఉత్పత్తి చేసే తేనెలో విశిష్టమైన సూక్ష్మజీవనాశక (యాంటీమైక్రోబియల్) లక్షణాలు ఉన్నాయని వారు కనుగొన్నారు. ఈ ఆవిష్కరణ యాంటీబయాటిక్ నిరోధకతపై పోరాటంలో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.
స్థానికంగా 'షుగర్‌బ్యాగ్' తేనెగా పిలిచే ఈ తేనె ముఖ్యంగా ఆస్ట్రోప్లెబీయా ఆస్ట్రాలిస్ వంటి మూడు జాతుల పురుగు తేనెటీగల నుంచి లభిస్తుంది. సిడ్నీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు జరిపిన అధ్యయనంలో ఈ తేనెలోని సూక్ష్మజీవనాశక గుణాలు అత్యంత ప్రభావవంతంగా ఉన్నాయని తేలింది. ఈ తేనెను వేడి చేసినా లేదా ఎక్కువ కాలం నిల్వ ఉంచినా దానిలోని ఔషధ గుణాలు చెక్కుచెదరవని, వాణిజ్యపరంగా వైద్య ప్రయోజనాలకు ఇది ఎంతో ఉపయోగకరమని వారు గుర్తించారు.
సాధారణంగా యూరోపియన్ తేనెటీగలు ఉత్పత్తి చేసే తేనెలోని యాంటీమైక్రోబియల్ లక్షణాలు హైడ్రోజన్ పెరాక్సైడ్‌పై ఆధారపడి ఉంటాయి. కాలక్రమేణా లేదా వేడి చేసినప్పుడు ఈ లక్షణాలు తగ్గిపోయే అవకాశం ఉంటుంది. కానీ, పురుగు తేనెటీగల తేనె ఇందుకు భిన్నమైనది.ఈ పురుగు తేనెటీగల తేనెలోని సూక్ష్మజీవ నాశక శక్తి కేవలం హైడ్రోజన్ పెరాక్సైడ్ వల్ల మాత్రమే కాకుండా, ఇతర నాన్-పెరాక్సైడ్ పద్ధతుల ద్వారా కూడా వస్తుందని అధ్యయనంలో వెల్లడైంది. దీనివల్ల హైడ్రోజన్ పెరాక్సైడ్ లేనప్పటికీ ఇది సమర్థవంతంగా పనిచేస్తుంది. ఇది మనుకా తేనెకు భిన్నమైనది, ఎందుకంటే మనుకా తేనె ప్రభావం ప్రధానంగా కొన్ని రకాల మొక్కలపై ఆధారపడి ఉంటుంది. ఆస్ట్రేలియాలోని ఆదిమవాసులు ఈ షుగర్‌బ్యాగ్ తేనెను సంప్రదాయ ఆహారంగానూ, గాయాలను మాన్పడానికి ఔషధంగానూ ఉపయోగిస్తున్నారు. ఇప్పుడు ఈ తేనె కృత్రిమ యాంటీబయాటిక్స్‌కు మంచి సహజ ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు.ఒక్కో పురుగు తేనెటీగ సమూహం ఏడాదికి అర లీటరు తేనెను మాత్రమే ఉత్పత్తి చేసినప్పటికీ, వీటి పెంపకం సులభం కావడం వల్ల పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే అవకాశం ఉందని పరిశోధకులు తెలిపారు. నియంత్రణ సంస్థల ఆమోదం లభిస్తే, ఈ తేనె అధిక విలువ కలిగిన మార్కెట్లలోకి ప్రవేశించగలదని, దీని యాంటీమైక్రోబియల్ లక్షణాలపై కొనసాగుతున్న పరిశోధన యాంటీబయాటిక్ నిరోధకత సమస్యకు కొత్త పరిష్కారాలను చూపిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచానికి చెప్పాం

మొదటిపేజీ తరువాయి
దేశీయంగా తయారు చేసిన ఆయుధాలు వాడిన భారత సైన్యం కేవలం 22 నిమిషాల్లోనే శత్రువులు మోకరిల్లేలా చేసింది' అని మోదీ అన్నారు. అంతేకాదు భవిష్యత్‌లో ప్రపంచవ్యాప్తంగా మేడిన్ ఇండియా ఆయుధాలు వాడే రోజు వస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు.సమాజంలో అణగారిన, వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం తమ ప్రభుత్వం గృహనిర్మాణం, తాగునీరు, ఆరోగ్య బీమా మొదలైన సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని మోదీ చెప్పారు.గతంలో కంటే, తాము అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో ఎక్కువ సంఖ్యలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్‌ను ప్రారంభించామని ప్రధాని అన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్

మొదటిపేజీ తరువాయి
5 ఏళ్లలో జగన్ కూడా బీజేపీ కి ఊడిగం చేశాడు. YSR కొడుకు అయ్యి ఉండి బీజేపీ అన్ని బిల్లులకు మద్దతు ఇచ్చారు- ఇప్పుడు చంద్రబాబు రాత్రి పడ్డ గొయ్యిలో పగలు పడ్డారు.రాష్ట్రానికి ఏ ఒక్క మేలు చేయని బీజేపీకి బాబు,పవన్ ఊడిగం చేస్తున్నారు.బీజేపీ గత 11 ఏళ్లుగా మోసం చేస్తూనే ఉంది.ప్రత్యేక హోదా మీద బీజేపీ మోసం చేసింది.పోలవరం ఎత్తు తగ్గించి అన్యాయం చేసింది.పోలవరం ఎత్తు తగ్గిస్తుంటే రాష్ట్ర ఎంపీలు ఒక్కరు కూడా మాట్లాడలేదు.ఒక్కరికి బీజేపీ మీద వ్యతిరేకంగా మాట్లాడే దమ్ము లేదు.-విభజన హామీలు విస్మరిస్తుంటే నోరు మెదపరు.రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత.ఢిల్లీని మించే రాజధాని అంటూ మోసం చేస్తుంటే బాబు,పవన్ కనీసం ప్రశ్నించడం లేదు.ఏడాది పాలన అంతా గొప్పల మయం.డబుల్ ఇంజన్ కాదు.. ట్రబుల్ ఇంజన్.సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్- సూపర్ సిక్స్ అంతా మోసమ.- ప్రతి రైతుకి 20 వేలు ఇస్తా అని ఇంత వరకు ఇవ్వలేదు. రాష్ట్రంలో 85 లక్షల మంది రైతులు ఉంటే 45 లక్షల మందికి ఇస్తున్నాం అని చెప్తున్నారు.తల్లికి వందనం కింద బిడ్డలను మోసం చేస్తున్నారు.87 లక్షల మంది పిల్లలు ఉంటే..67 లక్షల మందికి ఇచ్చారు.20 లక్షల మంది బిడ్డలకు ఎగ్గొట్టారు..నిరుద్యోగ భృతి ఊసే లేదు- మహిళలకు మహిళా శక్తి ఇక లేదు.ఈ పథకాన్ని P4 పథకానికి లింక్ పెట్టారు.ఎన్నికల ముందు p4 కి లింక్ పెడతాం అని ఎందుకు చెప్పలేదు.- ఒక్కో మహిళలకు 18 వేలు ఇస్తామని మోసం.- రెండు కోట్ల మంది మహిళలను మోసం చేశారు. గ్యాస్ ఒక్కటి అరకొర ఇచ్చి గొప్పలు చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ఊసే లేదు.- కర్ణాటక,తెలంగాణలో గొప్పగా ఉచిత బస్సు అమలు అవుతుంది. మహిళలకు భద్రత కల్పించాలని సోయి కూడా లేదు.- పండుగలు పబ్బాలు అంటూ కాలయాపన- జాబ్ క్యాలెండర్ లేదు.- ఒక్కరికి ఉద్యోగాలు లేవు.- ఫీజు రీయింబర్స్ బకాయిలు రాష్ట్రంలో 4700 కోట్లు.- ఆరోగ్య శ్రీ బకాయిలు 4 వేల కోట్లు- ఏడాదిలో 15 వేల కోట్ల విద్యుత్ భారం వేశారు- ఎస్సీ,ఎస్టీ,బీసీలకు 47 ఏళ్లకే పెన్షన్ అని మోసం- ఇదేనా సుపరిపాలన ?- నాలుక మందం ఎవరికి ?- గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పండి- ప్రశ్నించే మాకు కాదు నాలుక మందం- హామీలు ఇచ్చి మోసం చేసిన మీకే నాలుక మందం- మానిఫెస్టో అంటే 5 ఏళ్ల పాలనకు అని అర్థం- మీ ఇష్టం వచ్చినప్పుడు అమలు చేసేది కాదు మానిఫెస్టో- జగన్ వాహనం కింద పడి సింగయ్య చనిపోవడం దురదృష్టకరం- జగన్ ఇది గమనించక పోవడం బాధాకరం- ఇది ఫేక్ అని అనడం తప్పు.- వారికి- మీ పర్యటనలు బలప్రదర్శనలు- జగన్ పాలన లో మద్యం కుంభకోణం- ఇప్పుడు ఓడిపోయాక ప్రజల మధ్యకు వస్తున్నారు- ఉనికి కోసం బలప్రదర్శనలు- జనం మరిచి పోతారని తంటాలు- జగన్ కి ఎందుకు అనుమతి ఇస్తున్నారు ?- ప్రజలను ఎందుకు చంపుతున్నారు- ఫోన్ ట్యాపింగ్ మీద దర్యాప్తు జరుగుతుంది- కూటమి నిర్లక్ష్యం మీద పోరాటం చేసేది కాంగ్రెస్ మాత్రమే- ప్రతి నెల తాలి బజావో చేస్తున్నాం- మా పోరాటాలకు ఆంక్షలు పెడుతుంటారు- దీక్షలు చేస్తే భగ్నం చేస్తారు- హౌజ్ అరెస్ట్ లు చేస్తారు- వైసీపీకి ఒక న్యాయం..మాకు ఒక న్యాయం- జగన్ కి దగ్గరుండి బలప్రదర్శనలు చేయిస్తున్నారు- కార్ల కింద ,టైర్ల కింద జనాలను తొక్కే వాళ్లకు అన్ని అనుమతులు ఉంటాయి- ప్రశ్నించకుండా మా గొంతు నొక్కుతారు- మానవత్వం గురించి మాట్లాడే హక్కు జగన్ లేదు- నిర్లక్ష్యాన్ని ప్రశ్నించే హక్కు మాకుంది.- జగన్ పోరాటాలు అసెంబ్లీ వేదికగా చేయాలి.- బయట చేస్తూ అసెంబ్లీ వేదికగా కూడా పోరాటాలు చేయాలి- అసెంబ్లీ కి పోయే దమ్ము లేక బయట మాట్లాడుతున్నారు- నాకు జగన్ మీద మాట్లాడటం అజెండా కాదు- కాంగ్రెస్ పార్టీలో నాకు సూపర్ ఇమేజ్ అవసరం లేదు- నాకు రాజ్యాలు ఏలాలని లేదు.- కాంగ్రెస్ బలోపేతం మా ఏకైక అజెండా "అని వైఎస్ షర్మిల విమర్శించారు




## డ్రగ్స్ కేసులో నటుడు శ్రీరామ్‌కు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
చెన్నైలో వెలుగు చూసిన డ్రగ్స్ కేసులో తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో సుపరిచితుడైన హీరో శ్రీరామ్ అరెస్ట్ కావడం తీవ్ర కలకలం రేపుతోంది. అన్నాడీఎంకే పార్టీకి చెందిన మాజీ కార్యనిర్వాహకుడితో సంబంధాలున్న ఈ డ్రగ్స్ రాకెట్‌లో శ్రీరామ్ పాత్ర ఉందని తేలడంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడుకు చెందిన అన్నాడీఎంకే పార్టీ మాజీ కార్యనిర్వాహకుడు ప్రసాద్ డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడన్న పక్కా సమాచారంతో చెన్నై పోలీసులు రంగంలోకి దిగారు. ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసి, తమదైన శైలిలో విచారించారు. ఈ విచారణలోనే శ్రీరామ్‌కు తాము డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు నిందితులు అంగీకరించారు.దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే శ్రీరామ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన వద్ద నుంచి కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం శ్రీరామ్‌ను అరెస్ట్ చేసి, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత నుంగంబాక్కం పోలీస్ స్టేషన్‌కు తరలించి లోతుగా విచారించారు.పోలీసుల విచారణ అనంతరం శ్రీరామ్‌ను చెన్నై ఎగ్మోర్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయస్థానం శ్రీరామ్‌కు జులై 7వ తేదీ వరకు రిమాండ్ విధించింది. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు. ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు నుంగంబాక్కం పోలీసులు శ్రీరామ్‌ను కస్టడీలోకి తీసుకోవాలని భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి నేడు కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. శ్రీరామ్‌ను విచారిస్తే డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న కోలీవుడ్‌కు చెందిన మరికొందరు నటీనటుల పేర్లు బయటకు వస్తాయని పోలీసులు భావిస్తున్నారు.

### నేను డ్రగ్స్ అమ్మలేదు... కొనుగోలు చేశాను: శ్రీరామ్

డ్రగ్స్ వ్యవహారంలో అరెస్టయిన నటుడు శ్రీరామ్, తాను మత్తుపదార్థాలు కొనుగోలు చేసినట్లు అంగీకరించారు. అయితే, తాను వాటిని విక్రయించలేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్న శ్రీరామ్‌ను పోలీసులు మంగళవారం ఎగ్మోర్ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆయన తొలిసారిగా మీడియాతో మాట్లాడారు."నేను ఎలాంటి డ్రగ్స్ అమ్మలేదు. తెలిసిన వారి దగ్గర నుంచి మత్తుపదార్థాలు కొనుగోలు చేశాను" అని శ్రీరామ్ తెలిపారు. ఒక సెలబ్రిటీగా ఉండి డ్రగ్స్ తీసుకోవడం తప్పేనని ఆయన అంగీకరించారు.

## తలకాయలు తీసే జగన్ కు తాటికాయ చూస్తే భయం వేస్తోందా?: జ్యోతుల నెహ్రూ

మంగళగిరిలో జ్యోతుల నెహ్రూ ప్రెస్ మీట్
రాష్ట్రంలో అశాంతికి జగన్ కుట్ర అంటూ ఆరోపణలు
సుపరిపాలన చూసి ఓర్వలేకపోతున్నాడని విమర్శలు
జగన్ ఎప్పుడు బయటికి వచ్చినా
విధ్వంసం సృష్టిస్తున్నాడని వ్యాఖ్యలు



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-
వైసీపీ అధినేత జగన్ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించి రాష్ట్రంలో ముగ్గురు వ్యక్తుల మృతి కి కారకుడయ్యారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యో తుల నెహ్రూ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. కూటమి ప్రభు త్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతుంటే, ఓటమిని జీర్ణించుకోలేని జగన్ రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెహ్రూ ఈ వ్యాఖ్యలు చేశారు.గత ఎన్నికల్లో ఓటమిపాలైనప్పటి నుంచి జగన్ ఎప్పుడు బయటకు వచ్చినా విధ్వంసమే సృష్టిస్తున్నారని నెహ్రూ విమర్శించారు. పొదిలిలో అరాచక శక్తులను ఉసిగొల్పి హింసకు పాల్పడ్డారని, ఈ ఘటనను అందరూ చూశారని అన్నారు. బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తికి విగ్రహం పెట్టేందుకు ప్రయత్నించి, ఆ నెపంతో ముగ్గురి ప్రాణాలు పోవడానికి జగన్ కారణమయ్యారని ఆయన ఆరోపించారు. పల్నాడులో జగన్ కాన్వాయ్ కిందపడి వైసీపీ కార్యకర్త మరణిస్తే, వాహనం ఆపకుండా నిర్దాక్షిణ్యంగా వెళ్లిపోయారని, సమయానికి ఆసుపత్రికి తరలించి ఉంటే ఆ వ్యక్తి బతికేవాడని నెహ్రూ ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం అంబులెన్స్‌కు దారివ్వక పోవడం వల్ల మరో యువకుడు ప్రాణాలు కోల్పోయాడని, ఇది జగన్ సంస్కారహీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. కారు కింద కార్యకర్త పడిన విషయం తనకు తెలియదని చెప్పడం, తర్వాత డబ్బులు పంపానని చెప్పడం జగన్ రెడ్డి బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తోందని, డబ్బులతో తప్పును కప్పిపుచ్చలేరని హితవు పలికారు. ప్యాలెస్ ముందు తాటికాయ పడితేనే నానా యాగీ చేసిన జగన్ వైసీపీ కార్యకర్త తలకాయ కారు కింద పడితే పట్టించుకోలేదని మండిపడ్డారు. "తలకాయలు తీసే జగన్మోహన్ రెడ్డికి తాటికాయ చూస్తే భయం వేస్తోందా?" అంటూ నెహ్రూ వ్యంగ్యంగా ప్రశ్నించారు.జగన్ రెడ్డి లక్ష్యం ఒక్కటేనని, అరాచక శక్తులను అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించడం ద్వారా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ సుపరిపాలనను అడ్డుకోవడమేనని నెహ్రూ ఆరోపించారు. చంద్రబాబు సమర్థవంతమైన పాలనతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని, జగన్ ఎన్ని కుట్రలు చేసినా తిరిగి అధికారంలోకి రాలేరని స్పష్టం చేశారు. గతంలో శవ రాజకీయాలతో అధికారం చేపట్టిన జగన్, ఇప్పుడు మళ్లీ అదే పంథాలో కుట్రలకు తెరలేపుతున్నారని, అయితే ప్రజలు ఆయన నీచ రాజకీయాలను ఇప్పటికే తిరస్కరించారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలందరూ స్వేచ్ఛగా, ఎలాంటి భయం లేకుండా జీవిస్తున్నారని జ్యోతుల నెహ్రూ తెలిపారు. తమ ప్రభుత్వం జగన్ లాగా నియంతృత్వ విధానాలను అవలంబించడం లేదని, అయినప్పటికీ తనను నియంత్రిస్తున్నారంటూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కూటమి కార్యకర్తలు జగన్ బెదిరింపులకు భయపడరని, ఆయన కుట్రలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని నెహ్రూ పేర్కొన్నారు.

## ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు గంటల్లోనే తూట్లు.. మళ్లీ క్షిపణుల మోత!

ఇరాన్:పశ్చిమాసియాలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలకు తెరదించుతూ కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గంటల్లోనే ఉల్లంఘనకు గురైంది. ఒప్పందం అమల్లోకి వచ్చిన రెండు గంటలకే ఇరాన్ తమపై బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసిందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ చర్యకు గట్టిగా బదులిస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించింది.ఇజ్రాయెల్ సైనిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్దిసేపటికే ఇరాన్ నుంచి రెండు బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్ గగనతలంలోకి దూసుకువచ్చాయి. ఈ నేపథ్యంలో ఉత్తర ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక సైరన్‌లు మోగించారు. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని అధికారులు సూచనలు జారీ చేశారు.ఈ ఘటనపై ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇరాన్‌పై కఠినంగా స్పందించాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్)కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. టెహ్రాన్‌లోని అత్యంత కీలకమైన ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేయాలని స్పష్టం చేసినట్లు కాట్జ్ తెలిపారు. కాల్పుల విరమణకు అంగీకరించినప్పటికీ, ఇరాన్ నుంచి సైనిక ముప్పు పొంచి ఉందని ఇజ్రాయెల్ రక్షణ శాఖ అధికారి ఒకరు ఈ దాడులకు ముందే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తమ వైమానిక దళాన్ని, సైన్యాన్ని పూర్తి అప్రమత్తంగా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.అంతకుముందు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరనుందని తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ తర్వాత ఇరాన్ దీనిపై స్పందించిన తీరు కొంత గందరగోళానికి దారితీసింది. తాము ఇంకా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోలేదని చెబుతూనే, సైనిక చర్యలు ముగిశాయనే సంకేతాలు ఇచ్చింది. ఈ ప్రకటనల అనంతరం ఇరుదేశాల మధ్య దాడులు చోటుచేసుకున్నాయి. ఆ తర్వాత కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని ఇరాన్ అధికారికంగా ప్రకటించగా, ట్రంప్ ప్రతిపాదించిన ఒప్పందాన్ని తాము కూడా అంగీకరించినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. అయితే, ఈ ఒప్పందం కొన్ని గంటలకే నీరుగారిపోవడం గమనార్హం.

## జర్నలిజం స్కూల్ చైర్మన్ గా ఎన్.ఎన్.ఆర్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్.యు.జె – ఐ) కు చెందిన స్కూల్ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్.చైర్మన్ గా సీనియర్ జర్నలిస్ట్ నాగనబోయిన నాగేశ్వరరావు (ఎన్.ఎన్.ఆర్) ఎన్నికయ్యారు. ఈనెల 22న జరిగిన స్కూల్ గవర్నింగ్ బాడీ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నాగేశ్వరరావు ను చైర్మన్ గా సభ్యులు ఏకగ్రీవ తీర్మానంతో ఎంపిక చేశారు. 52 ఏళ్ల చరిత్ర కలిగిన ఎన్.యు.జె – ఐ వర్కింగ్ జర్నలిస్టుల కోసం మూడున్నర దశాబ్దాలుగా జర్నలిజం స్కూల్ ను ఢిల్లీ కేంద్రంగా నిర్వహిస్తోంది. ప్రతిష్టాత్మక స్కూల్ చైర్మన్ గా దక్షిణ భారతదేశం నుండి తొలిసారిగా నాగేశ్వరావు ఎన్నిక కావడం విశేషం. మూడు దశాబ్దాలకు పైగా జర్నలిస్టులో అపారమైన అనుభవం కలిగిన ఎన్.ఎన్. ఆర్. జాతీయ స్థాయి యూనియన్ కార్యకలాపాలలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. జర్నలిజం స్కూల్ తో రెండు దశాబ్దాల అనుభవం కలిగిన ఎన్ఎన్ఆర్ వివిధ పదవులను చేపట్టి వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజా ఎన్నికల్లో చైర్మన్ గా ఎన్నికయ్యారు.

**స్కూల్ ఆఫ్ జర్నలిజం ఎన్ యు జె ఐ నూతన కార్యవర్గం**

ఎన్ నాగేశ్వరరావు చైర్మన్ (విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్), రవీంద్ర భాజ పాయ్, వైస్ చైర్మన్(జబల్పూర్ – మధ్యప్రదేశ్), సర్జన శర్మ సెక్రటరీ (ఢిల్లీ),విచిత్ర శర్మ ట్రెజరర్ (ఢిల్లీ),కార్యవర్గ సభ్యులుగా సురేష్ శర్మ ప్రెసిడెంట్ ఎన్.యు.జె – ఐ (భోపాల్ మధ్యప్రదేశ్) త్రయోగ్ నారాయణ్ తివారి సెక్రటరీ జనరల్ ఎన్.యు.జె – ఐ(అయోధ్య – ఉత్తర ప్రదేశ్), అశోక్ మల్లిక్ పూర్వ అధ్యక్షులు ఎన్.యు జె – ఐ (చండీఘర్), హరీష్ వశిష్ట (చండీఘర్), డాక్టర్ ఉదయ్ జోషి (మహారాష్ట్ర) బల్దేవ్ శర్మ (జార?ండ్), ఎన్నికయ్యారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



గాజువాక ఉన్నత పాఠశాలలో పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులను ప్రాఫిట్ షూ కంపెనీ ఎండీ బి.ఎస్.కోటేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవారం గాజువాక ప్రాఫిట్ షూ షోరూంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న గాజువాక లా అండ్ ఆర్డర్ సిఐ పార్థసారథి విద్యార్థులను సత్కరించారు. పదవ తరగతిలో 585 మార్కులు సాధించిన నవ్యశ్రీ, అలాగే 580 మార్కులు సాధించిన వెన్నెల లను ఘనంగా సత్కరించి ప్రోత్సాహకాలను అందచేశారు. అనంతరం విద్యార్థుల ఉత్తమంగా తీర్చిదిద్దన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ ప్రసన్నను కూడా సత్కరించి గౌరవించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి సిఐ పార్థ సారధి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులు ఘటన సాధిస్తూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఎదుగుతుండటం సంతోషకరం అన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సామాజిక వేత్త బుద్ద అప్పలనాయుడు విద్యార్థులకు తన సొంత నగదును ప్రోత్సాహకంగా అందచేశారు.. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రాఫిట్ షూ గాజువాక షోరూమ్ ప్రతినిధులు మేనేజర్ ఎల్లపు రాము, గుడివాడ శ్రీనివాసరావు, ఎస్.కే.షఫీ, ఎం. మణిదీప్ పాల్గొన్నారు.

## సమాచార శాఖ రెగ్యులర్ డీడీగా కె. సదారావు బాధ్యతల స్వీకరణ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్టణం రెగ్యులర్ డీడీగా కె. సదారావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటి వరకు నెల్లూరు డీడీగా సేవలందించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా విశాఖపట్టణం ఉప సంచాలకులుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఇప్పటి వరకు ఇన్చార్జి డీడీగా వ్యవహరించిన డి. రమేశ్ నుంచి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ ను మురళీనగర్ లోని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వచ్చారు. సదారావు నియామకం పట్ల సమాచార శాఖ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో ఇన్చార్జి డీడీగా వ్యవహరించిన డి. రమేశ్.. ఎస్.ఐ.సి. ఏడీగా తన పూర్వ విధులకు వెళ్లిపోయారు.

## సుదర్శన క్రియ అత్యంత ఆనందదాయకమైన సంతోషం చేకూర్చుతుంది

### ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ అనుప్, శ్రీకాంత్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



హ్యాపీనెస్ ప్రోగ్రాంలో సుదర్శన క్రియ అనేది అత్యంత ఆనందదాయకమైన సంతోషాన్ని చేకూర్చుతుందని సీనియర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ అనూప్,ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్, స్పందన హాస్పిటల్ దగ్గర గల శ్రీ షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో హ్యాపీనెస్ ప్రోగ్రామును వారు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ,ఈ హ్యాపీనెస్ ప్రోగ్రాంలో ప్రాణ యామం,సుదర్శన క్రియ,ధ్యానం, నేర్చుకోవడానికి అత్యద్భుతమైన అవకాశమని తెలిపారు. ఉదయం 5బీ30 నుండి 8:30 వరకు, తిరిగి సాయంత్రం 5బీ30 నుండి రాత్రి 8-15 వరకు రెండు పూటలా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ హ్యాపీనెస్ ప్రోగ్రాం ఈనెల 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఆరు రోజులు పాటు నిర్వహిస్తామని తెలిపారు. సుదర్శన క్రియ చేయడం వలన పలు ప్రయోజనాలలో ఒత్తిడిని కలుగజేసే హార్మోన్స్ ను తగ్గిస్తుందని,నిరాశ నిస్పృహలోకి వెళ్లకుండా విముక్తి కలిగిస్తుందని, మానసిక స్థాయిని పెంపొందిస్తుందని, రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, చెడు కొలెస్ట్రాలను తగ్గిస్తుందని,బిపి, షుగర్ను అదుపులో ఉంచుతుందని, యాంటీ-యాక్సిడెంట్ ఎంజైమ్స్ స్థాయిని పెంచుతుందని, ఆరోగ్యవంతమైన, శారీరిక స్థితి,సుఖ నిద్ర లభిస్తుందని తెలిపారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో కళాత్మక జీవనం, ఉత్సాహమే జీవితం, ఆనందమే జీవితం,ప్రేమే జీవితం అనునటింటివి హ్యాపీనెస్ ప్రోగ్రాంలో లభిస్తాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీం లీడర్స్ ఈశ్వరయ్య ,కమలాకర్, వెంకటేశులు, మల్లయ్య , తిక్కనస్వామి, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట రాయులు అరెస్ట్..నగదు స్వాధీనం..కేసు నమోదు

### రూరల్ ఎస్సై శ్రీనివాసులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం మండల పరిధిలోని గరుడంపల్లి గ్రామంలో 5 మంది పేకాట ఆడుతున్న సమాచారాన్ని కనుగొని దాడి నిర్వహించారు.ఈ దాడిలో ఐదు మందిని అరెస్టు చేసి నగదు 6,200 రూపాయలు స్వాధీనం చేసుకొని కోర్టుకు పంపించడం జరిగిందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, పేకాట, మట్కా, ఇతర జూదాలు ఆడటం చట్టరీత్యా నేరమని తెలిపారు. అంతేకాకుండా అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, వాహనాలను నడిపేటప్పుడు అన్ని ఆధారాలు ఉండాలని తెలిపారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని,అలా ఇస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. సైబర్ క్రైమ్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కొత్త వ్యక్తులతో పరిచయాలు పెట్టుకోరాదని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు తిరిగినచో వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెవిలో పువ్వుతో పారిశుద్ధ్య కార్మికుల నిరసన -పనిముట్లు ఇవ్వకపోతే పనులు ఎలా చేయాలి...

**-కార్మికుల కుటుంబాల్లో ఒకరి ఉద్యోగం ఇవ్వాలి**

**-కార్మికుల దీక్షలో సిఐటియూ నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కూటమి ప్రతి పక్షంలో ఉన్న సమయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఉద్యమిస్తే, ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి, జనసేన నాయకులు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పైతం దీక్షా శిబిరానికి వచ్చి మద్దతు ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారని, అయితే అధికారంలోకి వచ్చిన అనంతరం అందరూ కలిసి కార్మికుల చెవిలో పువ్వులు పెట్టారని సిబిటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ విమర్శించారు. కూటమి ప్రభుత్వ చర్యలు కార్మికుల చెవిలో పూలు పెట్టే విధంగా ఉందని మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏసి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి జగదీష్ అధ్యక్షత వహించారు. ఈ నిరసనకు సిఐటియూ జిల్లా కార్యదర్శి ఈఎన్ వెంకటేష్ పాల్గొని మద్దతు ఇచ్చారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో పురపాలక సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న కూటమి నాయకులు శిబిరాలకు వచ్చి ఆందోళన కార్యక్రమాలకు మద్దతు తెలిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారని తెలిపారు. హిందూపురంలో జరిగిన ఆందోళన కార్యక్రమాలకు సినీ నటుడు, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శిబిరాలను సందర్శించి మద్దతు తెలిపి సమస్యలను పరిష్కరించాలని అప్పట్లో కోరడం జరిగిందన్నారు. చివరకు కార్మికుల డిమాండ్ల లో కొన్ని పరిష్కరిస్తూ గత ప్రభుత్వం జిఓను విడుదల చేసిందని. దీంతో ఆ సమయంలో కార్మికులు ఆందోళన విరమించినట్లు తెలిపారు. అనంతరం కూటమి అధికారంలోకి వచ్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులందరూ నాడు మద్దతు తెలిపిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, తమ సమస్యలను పరిష్కరిస్తారని ఆశించారన్నారు. అయితే కార్మికుల ఆశలపై కూటమి ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. సమస్యలను పరిష్కరించక పోగా, కార్మికులకు ఉద్యోగ భద్రత ఉన్న అప్కాస్ రద్దు చేయాలని చూస్తోందన్నారు. హిందూపురం మున్సిపాలిటీలో గత 35 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులు వారసత్వం మేరకు పారిశుద్ధ్య పనులు చేస్తూ పట్టణ సుందరీకరణకు సేవలందిస్తున్నారని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా చట్టం ప్రకారం పర్మినెంట్ చేయాలని చట్టాలు ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకుని కార్మికులను పర్మినెంట్ చేయడం లేదని వాపోయారు. అలాగే సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనాల అన్ని రంగాల కార్మికులకు అమలు చేయాలని తీర్పులు ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదని పేర్కొన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత ఒక్క వయా పైసా కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విధులు నిర్వహిస్తూ మృతి చెందిన కార్మికులకు మట్టి ఖర్చులు కూడా ఇవ్వలేని దుస్థితిలో మున్సిపాలిటీలు ఉండడం దురదృష్టకరమని విచారణ వ్యక్తం చేశారు. చని పోయిన, రిటైర్డ్ అయిన తర్వాత కుటుంబ సభ్యులకు ఉద్యోగం కూడా ఇవ్వడం లేదని, ఉన్నంతకాలం వారితో వెట్టిచాకిరి చేయించుకోవడం కార్మికులను బానిసలుగా చూడడం తప్ప కార్మిక సేవలను గుర్తించడం లేదని పేర్కొన్నారు. 20 నుండి 25 సంవత్సరాలుగా మున్సిపాలిటీ ప్రజలకు సేవ చేసినప్పటికీ ఇటీవల మున్సిపాలిటీలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, ఆ కుటుంబం ఆదుకునేందుకు ఎక్స్ గ్రేషియా రూ.7 లక్షలు ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ శాఖలలో మాదిరిగానే మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ 62 సంవత్సరాల పదవి విరమణ వయస్సు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని, దహన సంస్కారాలకు రూ.20వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిస్క్ అలవెన్స్, టి. ఎ, డి. ఎలు చెల్లించాలి. రిటైర్మెంట్ విఫిట్స్ (10సంవత్సరాలకు రూ.75,0 00) ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు విధులు నిర్వహించాలంటే వారికి పనిముట్లు చాలా ముఖ్యమన్నారు. అలాంటి పనిముట్లను ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. వెంటనే కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు, ఏకరూప దుస్తులు, చెప్పులు, కొబ్బరినూనె వెంటనే ఇవ్వాలన్నారు. వీటితోపాటు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు.

లేనిపక్షంలో ఏ క్షణంలోనైనా తాము విధులను బహిష్కరించి మెరుపు సమ్మెలోకి వెళ్తామన్నారు. ఈ దీక్షలకు సిఐటియు పట్టణ కన్వీనర్ రాము మద్దతు తెలిపారు. దీక్షల్లో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి రామచంద్ర, సంయుక్త కార్యదర్శి రామాంజనప్ప, ఉపాధ్యక్షులు చంద్ర, నాయకులు బాబయ్య, మూర్తి, శంకర, చంద్రశేఖర్ కుమార్, బాలాజీ, చంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, కవితమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లను క్రీడలలో భాగస్వామ్యం చేయాలన్నదే జేశాప్ లక్ష్యం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఏకగ్రీవంగా జిల్లా కమిటీ ఎంపిక**

**సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా రామరావు ని ఎన్నుక అయ్యారు**

**ప్రధానకార్యదర్శి గా ఇ. ప్రతాప్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



జర్నలిస్ట్ లను క్రీడలలో భాగస్వామ్యం చేయాలన్నదే జేశాప్ లక్ష్యమని జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లా జేశాప్ (జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ )మహాసభను అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిధి గృహంలో మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అనంతపురం, సత్యసాయి జిల్లా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా రేపటి రామాంజనేయులు ని ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి లు మాట్లాడుతూ, 2011 వైజాగ్ లో జేశాప్ ప్రారంభం అయినదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాలలో జేశాప్ కమిటీ లు ఏర్పాటు చేసి క్రీడా జర్నలిస్ట్ లను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు.ఇప్పటి వరకు వైజాగ్, కాకినాడ,అనంతపురం, గుంటూరు విజయవాడలలో రాష్ట్ర స్థాయి జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులుగా రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ, నిత్యం పని ఒత్తిడికి గురి అయ్యే జర్నలిస్ట్ లకు ఉపశమనం కలిగించేందుకు జేశాప్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియ చేశారు.కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## మాట మార్చిన లేపాక్షి అన్నదాన కమిటీ సభ్యులు: శివరాత్రి ఉత్సవాలకు మూడు లక్షలు ఇస్తామన్నారు.

### లక్ష రూపాయలతో సరిపెట్టారు

ప్రజాభూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో గత శివరాత్రి సందర్భంగా లేపాక్షి అన్నదాన కమిటీ సభ్యులు శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు మూడు లక్షలు ఇస్తామని చెప్పి లక్ష రూపాయల తోనే సరిపెట్టుకున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. తాము అడగకుండా నే కమిటీ సభ్యులు ఉత్సవాల నిర్వహణకు మూడు లక్షలు ఇస్తామని చెప్పడాన్ని తాము ఆహ్వానించామన్నారు. అయితే శివపార్వతుల పూల పల్లకి ఉత్సవానికి లక్ష రూపాయలు ఇస్తామని, ఆలయంలో స్వాముల వారి ధూప దీప నైవేద్యానికి మరో రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారన్నారు. ఈ విషయాన్ని ఆహ్వాన పత్రికలతో పాటు వార్తాపత్రికలలో ప్రకటించిన విరాళాన్ని తెలపడం జరిగిందన్నారు. ఉత్సవాలు గడిచి మూడు నెలలు పూర్తయిన వారు ఇస్తామన్న డబ్బులు ఇవ్వలేదన్నారు. ఈ విషయాన్ని కమిటీ సభ్యులకు గుర్తు చేయగా డబ్బులు ఇచ్చేది లేదని అన్నదాన కమిటీ సభ్యులు తెలుపుతున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. దైవకార్యాలకు అడగకపోయినా విరాళం ప్రకటించి ఇవ్వకపోవడం తనను బాధ కలిగిస్తోందన్నారు. ఉత్సవాలకు తాను సొంత నిధులను వెచ్చించానన్నారు. అట్టి నాపైనే అన్నదాన కమిటీ సభ్యులు నిందలు వేయడం మంచి పద్ధతి కాదని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వీసీ ప్రసన్న శ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



కూటమి సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సాయింత్రం అమరావతిలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలు ఆమె తెలియజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏడాది కాలంలో చేపట్టిన సంస్కరణలు, అందించిన సంక్షేమం, అభివృద్ధికి చేసిన కృషిని వివరించారని వీసీ తెలిపారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర- 2047, అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా రూపొందిస్తున్న ప్రణాళిలు వంటి కార్యక్రమాల్లో ఆయా జిల్లాల పరిధిలోని యూనివర్శిటీలు బాధ్యతయుతమైన, చైతన్యవంతమైన పాత్ర పోషించాలని సీఎం కోరినట్లు ఆమె తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర-యోగాడే కార్యక్రమాలు రికార్డులు సృష్టించాయని, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు, 2 గిన్నిస్ వరల్డ్ రికార్డులతో ఏపీని చరిత్రలో నిలిపారని సీఎం పేర్కొన్నారు. అలాగే నన్నయ విశ్వవిద్యాలయం యోగాంధ్ర ప్రోగ్రాం విశేషాలు వీసీ తెలిపారు. యోగాంధ్ర ప్రోగ్రాంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కుటుంబంలో 18662 మంది విద్యార్థులు యోగాంధ్ర ప్రోగ్రాంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. దీనికి ఫలితంగా నన్నయ విశ్వవిద్యాలయానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, మిరాకిల్స్ వరల్డ్ రికార్డ్ సొంతమయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, ఆయా విశ్వవిద్యాలయాల వీసీలు అధికారులు పాల్గొన్నారు.

## నేడు విడతల వారి విద్యుత్కు అంతరాయం.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఏపీ ట్రాన్స్కో లో ప్రధానమైన 132 కెవి సామర్లకోట- రామచంద్రాపురం డబుల్ సర్క్యూట్ వన్ అండ్ టూ లో ఏపీ త్రయం దగ్గర పాడైపోయిన కండక్టర్ ను, ఎక్విప్మెంట్ మార్పు చేయుటలో భాగంగా యీ నెల 25వ తేదీ బుధవారం మొత్తం 33 కె.వి లీడర్స్ అలాగే 11 కె.వి లీడర్స్ చుట్టుప్రక్కల ఏరియాలలో రామచంద్రపురం మండలం కె. గంగవరం, రాయవరం కపిలేశ్వర , ద్రాక్షారామంలో ఉదయం 06.00గంటల నుండి సాయంత్రం06.00 గంటల మధ్యలో అప్పుడప్పుడూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని కావునా యావన్మంది విద్యుత్ వినియోగ దారులు ఇలాంటి అంతరాయనికి సహకరించాలని విషయం గ్రహించి తగు ఏర్పాట్లు చేసుకోవలసినదిగా , రామచంద్రవురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రత్నాలరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వాహనదారులు తప్పనిసరి లైసెన్సులు కలిగి ఉండాలి ఎస్సైనారాయణ

ప్రజాభూమి, పులివెందుల



వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సులు తప్పనిసరిగాకలిగి ఉండాలని ఎస్సై నారాయణఅన్నారు. మంగళవారం పట్టణములోని పూల అంగళ్ళ సర్కిల్లో సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలను తనిఖీ నిర్వహించారు. లైసెన్సులు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు లైసెన్సులు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్ బాలుర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిపాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

## రెండు పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించిన కూటమి నాయకులు

భీమవరం ప్రజాభూమి



ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని, ప్రభుత్వం కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జెడ్ఆర్ యుసిసి మాజీ సభ్యులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ విజ్జురోతి రాఘవులు అన్నారు. భీమవరం అడబాల చంద్రరావు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, ఆర్ హెచ్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఎమ్మెల్యే అంజిబాబు అందించిన నోట్ పుస్తకాలను మంగళవారం అందించారు. వారు మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో ప్రతి విద్యార్థి చదువుకోవాలన్నదే ఎమ్మెల్యే అంజిబాబు లక్ష్యమని, విద్యకు ఎమ్మెల్యే అంజిబాబు అందిస్తున్న సహకారాలు అద్వితీయమని అన్నారు. కూటమి నాయకులు కొండ్రు శ్రీనివాస్, గొంతిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజు నాడు వచ్చిన పుస్తకాలను పట్టణంలోని 11 మున్సిపల్ పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలను సాధించడానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. అనంతరం రెండు పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో నారిపల్లి లక్ష్మణ రావు, లంక లక్ష్మి నారాయణ, జిన్నల రాంబాబు, బాద రమణ, హెచ్ఎం లు కె రాజారత్నం, కే నాగలక్ష్మి, లంకి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం

భీమవరం ప్రజాభూమి



మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దామంటూ పోలీస్ ఈగల్ శాఖ, వరల్డ్ హుమన్ రైట్స్ అధ్వర్యంలో భీమవరం ఝాన్సీ లక్ష్మి బాయి మున్సిపల్ హైస్కూల్లో ర్యాలీ, అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించారు. వరల్డ్ హుమన్ రైట్స్ ఏపీ చైర్మన్ పర్రిపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావలపై పాఠశాల , కళాశాలల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశ భవిష్యత్తును కుంగదీసే మాదక ద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని అన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించేందుకు ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. పోలీస్ ఈగల్ శాఖ అడ్వైజర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగించిన అమ్మిన 1972 నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ఎన్ పిడిఎస్ యాక్ట్ లో పేరు నమోదైతే సొసైటీలో ఉనికి కోల్పోతారన్నారు. కార్యక్రమంలో పోలీస్ ఈగల్ శాఖ కానిస్టేబుల్స్ మురళీ, ఆర్ ఆర్ డి ఎస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ కె శ్రీనివాస్ రావు, ప్రభుత్వ యుజీసీ కో ఆర్డినేటర్ డా అరవింద స్వామి, ఓలేటి రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడలిలకు స్వాతంత్ర సమరయోధుల పేర్లను నామకరణం చేయాలని వినతి

భీమవరం ప్రజా భూమి



భీమవరం 4,5 వార్డులోని నరసయ్య అగ్రహారం పరిధిలోని ప్రధాన కూడలిలోని రహదారులకు స్వాతంత్ర్య సమర యోధుల పేర్లను నామకరణం చేయాలని వార్డు వసూలు కోరారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డికు వార్డు వాసులు వినతిపత్రాన్ని అందించారు. వార్డు వాసులు చెరుకువాడ రంగసాయి, ఇందుకూరి సుబ్రహ్మణ్యం రాజు, పెన్మెత్స సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ఈ వార్డులో 4 ప్రధాన కూడళ్ళు కలిసి ఒక కూడలిగా ఉన్న ప్రదేశాలు ఏ నామకరణం లేకుండా ఉన్నాయని, భీమవరంలో అనేక మంది దేశభక్తులు, సంఘ సేవకులు, ప్రముఖుల పేర్లను రోడ్లకు నామకరణం చేయాలని కోరారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ భూపతిరాజు బాపిరాజు పేరును 4,5 వార్డులకు నామకరణం చేయాలని, స్వాతంత్ర్యోద్యమంలో ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని అనేక సార్లు జైలుకి వెళ్ళిన బాపిరాజు చరిత్ర ఘనమైనదని అన్నారు. మహనీయుల చరిత్రలు కనుమరుగై పోకుండా ఈ విధంగా రోడ్లకు రహదారులకు నామకరణం చేయడం వలన భావితరాలకు తెలుస్తుందని, ఈ విషయంపై తప్పక సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లూరి శివరామరాజు, మాజీ కౌన్సిలర్ విజ్జురోతి రాఘవులు, గంధం రాధ, కొండ్రు శ్రీనివాస్, యలమంచిలి శ్రీనివాస్, విన్నకోట వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన్మన్ ప్రచార కార్యక్రమం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ధర్తీ ఆబా జనభాగిదారి అభియాన్ %d% పీఎం-జన్మన్ ప్రచార కార్యక్రమం?భాగంగా, నేడు గంగన్నగూడెం గ్రామంలో లబ్ధి పంపిణీ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కొర్స వెంకట లక్ష్మి , హౌసింగ్ ఏ ఈ సీతారాంప్రసాద్, వ్యవసాయ అధికారి కె గంగాధర్ , నరేగా ఏపీవో జాన్ వెల్లేషలెయ్ , ఆర్డబ్ల్యూఎస్ వే యి వినయ్ , తదితర మండల అధికారులు హాజరై శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. శిబిరంలో గ్రామస్థులకు ప్రధానంగా అందించిన సేవలు:ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డు, బ్యాంకు ఖాతాల ప్రారంభం,టీబీ , సికిల్ సెల్ వ్యాధుల స్క్రీనింగ్, పోషకాహార కిట్లు, మాతృ వందన పథకంఈ సందర్భంగా పీఎంజేజేబుక్ మరియు పి ఎం ఎస్ బి వై బీమా పథకాలపై అవగాహన కల్పించబడింది. ప్రజలు ఆసక్తితో అప్లికేషన్లు సమర్పించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామస్థులు తమ గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని వినతి చేశారు. ఈ విజ్ఞప్తిని అధికారులు గమనించి, సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలియజేశారు.

## కళ్ళచెరువులో శాఖల పొలం పిలుస్తుంది కార్యక్రమము

## ప్రతి రైతు ఈ కే వై సీ చేయించుకోవాలి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు చింతలపూడి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి నాగ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు రైతులతో కలిసి వరి నారుమడులను పరిశీలించడం జరిగింది. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన నారు పెంచడం చాలా ముఖ్యమని, నారుమడిలో తప్పనిసరిగా ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు పాటించడం వలన తెగుళ్ళ పురుగుల నుండి వరి నారుమడులను సంరక్షించుకోవాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంలో భాగంగా సొంత భూమి కలిగిన ప్రతి రైతు కూడా ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు, వ్యవసాయ సహాయకులు సందీప్, విష్ణువర్ధన్, పశు సంవర్ధక శాఖ సహాయకులు మరియు గ్రామ రైతు సోదరులు హాజరైనారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో పలు సమస్యలపై పిర్యాదులు సమ్పర్పించిన బాధితులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా పోలవరం ఎమ్మెల్యే చిర్రిబాలరాజుకి మంగళవారం పలు సమస్యలపై ప్రజలు పిర్యాదులు సమర్పించారు.ప్రజల వద్దనుంచి పిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే స్పందించి తక్షణమే సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్ లో మాట్లాడి సమస్యలపై చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గం లో సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి నేరుగా ఆయనను కలిసి విన్నవించుకోవచ్చని కోరారు.నియోజకవర్గం లో ప్రజా సమస్యలు తీర్చడానికి కార్యాలయం లో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ గ్రామ, మండల కమిటీల ఏర్పాటు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



తెలుగుదేశం పార్టీ గ్రామ, మండల నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొరగం శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని బుసరాజుపల్లి నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ గ్రామ, కమిటీలు మండల కమిటీ లు ఏర్పాటుపై నియోజవర్గతెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కమిటీల పరిశీలకులు అంగర రాంగ్మోహన్, అనపర్తి వెంకట్ నారాయణ హాజరయ్యారు. ఈ సమావేశంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఏడు మండలాలకు పరిశీలకులను నియమించడం పూర్తయిందని చెప్పారు. పోలవరం నియోజకవర్గం లోని ఏడు మండలాలకు మండల పరిశీలకులు వెళ్లి అక్కడ స్థానిక నాయకులతో చర్చించి, అందరి ఏకాభిప్రాయంతో గ్రామ కమిటీలు నియమిస్తారని తెలిపారు. కుక్కునూరు మండలానికి పరిశీలకులుగా మాటూరు వెంకట రామయ్య, వేలేరుపాడు మండల పరిశీలకులుగా ఎం. నారాయణ ప్రసాద్, టి .నర్సాపురం మండల పరిశీలకులుగా గుట్ట వెంకటేశ్వరరావు, జీలుగు మిల్లి మండల పరిశీలకులుగా రావూరి కృష్ణ, బుట్టాయ గూడెం మండల పరిశీల కులుగా పాట్నాల వెంకటేష్ బాబు, కొయ్యలగూడెం మండల పరిశీలకులుగా కర్ణం పెద్దిరాజు, పోలవరం మండల పరిశీలకులుగా కిలారి నాగ వెంకట సత్యనారా యణను నియమించినట్లు చెప్పారు. ఈ పరిశీలకుల సమక్షంలో గ్రామ కమిటీలు, మండల కమిటీలు నియమించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, సుంకవల్లి సాయి, పారేపల్లి నరేష్, అమరవరపు అశోక్, మునిశెట్టి నాగు, యంద్రప్రగడ శ్రీనివాసరావు, గద్దే అబ్బులు తదితరులు పాల్గొన్నారు

# కామవరపుకోట, కళ్ళచెరువు గ్రామాలలో వ్యవసాయ శాఖల పొలం పిలుస్తుంది

## ప్రతి రైతు ఈ కేవైసీ చేయించుకోవాలి:ఏవో డి ముత్యాలరావు

ప్రజాభూమి, కామవరపుకోట



ప్రతి ఒక్కరూ ఈకవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు కోరారు. ఈ కార్యక్రమమునకు చింతలపూడి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి నాగ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు రైతులతో కలిసి వరి నారుమడులను పరిశీలించడం జరిగింది. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన నారు పెంచడం చాలా ముఖ్యమని, నారుమడిలో తప్పనిసరిగా ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు పాటించడం వలన తెగుళ్ళ పురుగుల నుండి వరి నారుమడులను సంరక్షించుకోవాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంలో భాగంగా సొంత భూమి కలిగిన ప్రతి రైతు కూడా ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు, వ్యవసాయ సహాయకులు సందీప్, విష్ణువర్ధన్, పశుసంవర్ధక శాఖ సహాయకులు గ్రామ రైతు సోదరులు హాజరైనారు.

# జూలై 9 తేది న జరిగే సమ్మె ను పరిశ్రమ యాజమాన్యాలు జయప్రదం చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అమలు చేయాబోతున్న నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని జరుగుతున్న జూలై 9తేది న దేశవ్యాప్త సమ్మె ను పరిశ్రమ కార్మికులు జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఇండియా ఫుడ్ ఎక్స్పోర్ట్ జీడీపిక్కల పరిశ్రమ యాజమాన్యానికి ,వీరభద్ర రొయ్యల పరిశ్రమ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వర రావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత బ్రిటిష్ పరిపాలన నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ఆ స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం కార్మికులకు అన్యాయం చేయమని అన్నారు .పరిశ్రమ యజమానులకు లాభం చేకూర్చే విధంగా కార్మికులు శ్రమను యజమానులకు దోచిపెట్టడమే ఉన్నారు. జులై 9 వ తారీఖున దేశవ్యాప్తంగా కార్మిక వర్గం అంతా రోడ్డుపైకి వచ్చి తమ హక్కుల కోసం నినదిస్తున్నారని వారు అన్నారు .పరిశ్రమంలో ఈనాటికి కూడా పిఎఫ్ ఈఎస్ఐ భద్రత సౌకర్యాలు లేకపోయినఅధికారులు నమ్మకనిరెత్తినట్టుగా ఉన్నారని ఈ సందర్భంగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంపుదలపై రాష్ట్రంలో కార్మిక వర్గం నినాదించాలని 8 గంటలు పని దినాలు కాపాడుకోవాలని అన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు ,కేటాయించి కాపాడాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చే విధంగా చట్టం చేయాలని, స్వామినాథం కమిటీ సిఫార్సులు అమలు చేయాలని అన్నారు. అవునా పరిశ్రమ కార్మికులంతా జూలై 9 పని బంద్ చేసి సమ్మెలో పాల్గొనాలని ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యుడం కొల్లి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

## లంపకలోవ,ఉత్తరకంచి గ్రామాల్లో రైతులతో సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్తరకంచి,లంపకలోవ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏవో జోకా అమృత రైతులతో సమావేశమై ఖరీఫ్ సీజన్ విత్తన శుద్ధి గురించి ప్రయోగాత్మంగా రైతులకు తెలియచేశారు.అలాగే మొదటి దమ్ములో వేసుకోవాల్సిన కాంప్లెక్స్ ఎరువులు గురుంచి,నారు మడిలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు.అలాగే రైతులు సేంద్రియ వ్యవసాయం మీద దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమా ల్లో సుబ్బారారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,లంపకలోవ గ్రామ సర్పంచ్ పంది మణి కుమారి దొరబాబు, కూటమి నాయకులు,అలాగే పెద్ద ఎత్తున రైతులు,వ్యవసాయ సాగు సిబ్బంది పాల్గొన్నారు.

# రమణయ్యపేట జె.అన్నవరం ఆర్ అండ్ బి రహదారి అభివృద్ధికి తోడ్పడవలసింది

## ఆ శాఖ చీఫ్ ఇంజనీర్ నయీములను కలిసి విజ్ఞప్తి చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రధాన రహదారి అల్లూరి సీతారామరాజు జిల్లా ముఖ ద్వారమైన ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుంచి జె. అన్నవరం రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని, ఆ రోడ్డుపై ప్రయాణం చేయడానికి ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం చేపట్టేలా సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే సత్య ప్రభ మంగళగిరిలో ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లా ను కలిసి వినతి పత్రన్ని మంగళవారం అందజేశారు. జె .అన్నవరం రహదారి నిర్మాణం జాప్యం కావడంతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆమె వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ ఆర్ అండ్ బి రహదారి గత పది సంవత్సరాల నుండి ధ్వంసం అయిందని అయితే గత ప్రభుత్వంలో ఈ రహదారి అభివృద్ధికి నిధులు కేటాయించిన కాంట్రాక్టర్ పండ్లను గత ఐదు సంవత్సరాల నుండి నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తూ తత్యారం చేస్తున్నారని ఆమె ఇంజనీరింగ్ చీఫ్ కు ఫిర్యాదు చేశారు. ఈ రహదారి నిమిత్తం రోడ్డు ఫోటోలు, వివిధ పత్రికల్లో నిర్మాణ పనులు జాప్యంపై వచ్చిన వార్తలను ఎమ్మెల్యే చీఫ్ ఇంజనీర్ వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ రహదారి నిర్మాణం పై చీఫ్ ఇంజనీర్ స్పందిస్తూ వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి చరవాణిలో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు.

# మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు వర్ధనీడి సుజాత

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం కరప గ్రామంలో గత 15 రోజులుగా మైనర్ బాలిక (15)ను కిడ్నాప్ చేసిన ఘటనపై జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వర్ధనీడి సుజాత మండిపడ్డారు.రాజస్థాన్ కు చెందిన వ్యక్తి కరప వచ్చి స్థిరపడ్డాడు. అతనికి భార్య,ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. స్థానిక పాఠశాలలో చదువుతున్న పెద్ద కూతురుని వాళ్ళ ప్రక్క ఇంట్లో ఉండే బుద్దాల చిన్నారావు కుమారుడు షణ్ముఖ మణికంఠ (22) తీసుకుని వెళ్ళిపోయాడని,ఈ విషయాన్ని అదే రోజు రాత్రి కడప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.సోమవారం కలెక్టరేట్లో జరిగిన పిజిఆర్ఎస్లో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వర్ధనీడి సుజాత మాట్లాడుతూ దీనిపై సమగ్ర విచారణ జరిపించి, కిడ్నాప్ చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, మైనర్ బాలిక ప్రాణాలకు రక్షణ కల్పించాలని అన్నారు. తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురికాకుండా వెంటనే బాలిక ఆచూకే తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

ప్రజాభూమి


## టేకులూరు ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలకు మరో ఉపాధ్యాయు డను ఏర్పాటుచేయాలి: ( ఎంపీపీ. కారం లక్ష్మి)

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల పరిధిలోని టేకులూరు గ్రామంలో గల ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలకు మరో ఉపాధ్యాయు డను ఏర్పాటుచేయాలనీ, మండల ఎంపీపీ కారం లక్ష్మీ ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. మారుమూల కొండ రెడ్డి గ్రామమైన టేకులూరు గ్రామాన్ని మంగళవారం స్థానిక ఎంపీపీ కారం లక్ష్మి తనిఖీ చేశారు. స్కూల్ తనిఖీకి వెళ్లినటువంటి ఎంపీపీ కి స్థానిక గ్రామ పెద్దలు విద్యా కమిటీ చైర్మన్ తదితరులు కలిసి పాఠశాల పరిస్థితిపై వివరించారు. దాదాపు పాఠశాలలో 40 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ఇంకా కొత్తవారు చేరే వారు ఉన్నారని, వీరందరికీ ఒక్కరే ఉపాధ్యాయులు ఉన్నారని తను డ్యూటీలో భాగంగా ఆన్లైన్ లేదా మీటింగ్లకు బయటకు వెళితే మరో ఉపాధ్యాయుడు స్కూలులో లేకపోవడం వలన పిల్లల చదువు పాడవుతుందని, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి మరో ఉపాధ్యాయుని నియమించాలని కోరడం జరిగింది. దీనిపై స్పందించిన ఎంపీపీ ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యా కమిటీ చైర్మన్ మరియు గ్రామ పెద్దలు మరియు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, పొడియం శ్రీరామమూర్తి, పంకు సత్తిబాబు, వడ్లది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న వరదల పై సమావేశం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం వద్ద ఈ ఏడాది రానున్న వరదల పై ప్రజా ప్రతినిధులు, అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోదావరి, శబరి వరదలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు సూచనలు, ప్రణాళికలను చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, ఎంపీపీ కారం లక్ష్మీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, తహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో, ఎస్ఐ సంతోష్ కుమార్, డాక్టర్ అనిల్ కుమార్, డీ టీ, ఆర్ ఐ, ఏ ఇ ఆర్డబ్ల్యూఎస్, ఈ ఓ పి ఆర్ డి, విద్యుత్ సిబ్బంది, ఎంఈవో, ఏవో అగ్రికల్చర్, రాజకీయ నాయకులు, బోట్స్ మరియు లాంచీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## టేకులూరు గ్రామానికి రోడ్డు నిర్మించాలని ధర్నా

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని మారుమూల కొండరెడ్డి గ్రామం అయిన టేకులూరు గ్రామానికి రోడ్డు నిర్మించాలని, ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రహదారిపైన మంగళవారం ధర్నా నిర్వహించారు. మండల సిపిఎం పార్టీ నాయకత్వం, స్థానిక ఎంపీపీ కారం లక్ష్మి సంయుక్తంగా టేకులూరు గ్రామాన్ని గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంలో గ్రామస్తులందరూ సమావేశమై గ్రామస్తులు పార్టీ నాయకత్వంతో మాట్లాడుతూ మా గ్రామం రావడానికి సరైన రోడ్డు లేదని, గత పది సంవత్సరాలుగా ఈ రాళ్లు తేలిపోయినటువంటి రోడ్డుపైనే ప్రయాణం చేయవలసి వస్తుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రావాలన్న ఇబ్బందిగా ఉన్నదని ఎవరైనా అనారోగ్యం పాలైతే వారిని ద్విచక్ర వాహనం ద్వారా నాలుగు కిలోమీటర్లు ఉన్నటువంటి కుందులూరు గ్రామం వరకు తీసుకువెళ్లి అంబులెన్స్ ఎక్కించి పంపవలసి వస్తుందని వాపోయారు. మా గ్రామం పరిస్థితి పై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని దానికి మీరందరూ కూడా సహకరించాలని అక్కడి ప్రజలు కోరడంతో వారి కోరిక మేరకు రోడ్డుపైన బయటాయించి గంటపాటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా మారుమూల గిరిజన కొండ రెడ్డి గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం కల్పించకపోవడం దారుణమని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిన్నబాబు, మండల కమిటీ సభ్యులు పంకు.సత్తిబాబు, పోడియం శ్రీరామమూర్తి, వడ్లాది రమేష్, కారంసుందరయ్య, కమ్మ చిచ్చు సత్యనారాయణ, సీరపు తాతబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 65 పై బడిన వారికి, వికలాంగులకు పిడిఎస్ బియ్యం ఇంటివద్దకే

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే జూలై నెల పిడిఎస్ రైస్ ఈ నెల జూన్ 26 నుండి 30 వరకు 65 సంవత్సరాలు వయస్సు పై బడిన వారికి మరియు వికలాంగులకు ఇంటికే రైస్ డిస్ట్రిబ్యూషన్ చేయటం జరుగుతుందని, చింతూరు ఐటిడిఎ పీఓ అపూర్వ భరత్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రతి ఒక ఎఫ్పీ షాపుకి ఒక సచివాలయం ఉద్యోగిని, ఈ బియ్యం పంపిణీ మానిటర్ చేయటానికి నియమించడం జరుగుతుందని అన్నారు. కావున 65 వయస్సు పై బడిన వారు మరియు వికలాంగులు ఎవరు కూడా ఎఫ్ పి షాపు వద్దకు వెళ్ళవద్దు, వారి వద్దకే బియ్యం పంపిణీ చేయటం జరుగుతుందని చెప్పారు. మన నాలుగు మండలాలలో మొత్తం 3694 మంది 65 సంవత్సరాలు పై బడిన వారు మరియు వికలాంగులు ఉన్నారని, వీరికి ఈ నెల జూన్ 26 నుండి 30 వరకు రైస్ డిస్ట్రిబ్యూషన్ ప్రణాళిక అనేది సిద్ధం చేయటం జరుగుతుందని పేర్కొన్నారు.

## భాష్యం స్కూల్ ఆధ్వర్యంలో కాకినాడ డిస్టిక్ ఒలింపిక్ అసోసియేషన్ ఒలంపిక్ డే రన్ విద్యార్థులతో అత్యంత ఘనంగా ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో భాష్యం స్కూల్ ఆధ్వర్యంలో కాకినాడ డిస్టిక్ ఒలింపిక్ అసోసియేషన్ ఒలంపిక్ డే రన్ 2025ను ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి రాజీవ్ గాంధీ మున్సిపల్ హై స్కూల్ వరకు ర్యాలీగా వివిధ స్కూళ్లకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులతో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ మేళం రామకృష్ణ,మార్నిడి రంగబాబు, భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి.వేణు విచ్చేశారు.ఈ ఒలంపిక్ డే రన్ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి రాజీవ్ గాంధీ మున్సిపల్ హై స్కూల్ వరకు ర్యాలీగా వివిధ స్కూళ్లకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో అలాగే శరీరానికి వ్యాయామం మరియు ఆటలు అంతే ముఖ్యమని ఎన్నో వందల సంవత్సరాల క్రితం ఈ ఒలింపిక్ డే ను ప్రారంభించారని మన భారతదేశం నుండి ఎన్నో ఒలింపిక్ మెడల్స్ సాధిస్తున్నామని మన పిఠాపురం నుంచి కూడా అటువంటి ప్రఖ్యాతిగాంచిన ఒలింపిక్ మెడల్స్ సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ విద్యార్థులు, మమత స్కూల్ విద్యార్థులు,చైతన్య స్కూల్ విద్యార్థులు, ఆర్ఆర్బీ హెచ్ ఆర్ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వనం వీరబాబు, మమత హై స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు,పిఇటి లు బండే కృష్ణార్జున,రౌతు రాజా, పాలూరి వాసు,కె.గాంధీ, సతీష్,హరీష్,శేఖర్,వనం సత్యప్రియ, బలపల్లి అనిల్,బాలు,వివిధ స్కూళ్లకు సంబంధించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల స్థానచలనం పై వినతి పత్రం



ప్రజాభూమి గండేపల్లి

గ్రామా వార్డు సచివాలయ ఐక్య కార్యాచరణ సమితి- రేషనలైజేషన్ మరియు బదిలీలు గూర్చి - గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల విన్నపము-సొంత మండలంలో పనిచేసుకునే వెసులుబాటు ఇవ్వాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కు చేరుకుని ఇంచార్జి ఎంపీడీవో చందర్రావుకు వినతిపత్రం అందించారు. వినతిపత్రంలోని అంశాలు సీనియారిటీ లిస్టు - ప్రమోషన్ ఛానల్- నోషనల్ ఇంక్రిమెంట్స్ కొరకు. 1.ఉద్యోగుల సొంత మండలం లో పనిచేసే వెసులుబాటు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సొంత మండలం లో పనిచేయుటకు వీలు కల్పించని కారణంగా అతి తక్కువ వేతనాలు పొందుతున్న మాకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. హేతుబద్దీకరణ రీత్యా పక్క మండలం లో కూడా అవకాశం దొరకక చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. కావున సొంత మండలం లో పోస్టింగ్ ఇప్పించగలరాని వేడుకుంటున్నాము 2.ట్రాన్స్ఫర్ ప్రక్రియ పై స్పష్టత ,ట్రాన్స్ఫర్ ప్రక్రియ సజావుగా పారదర్శకముగా జరిగే లాగున ఏ ఒక్క అభ్యర్ధికి నష్టం జరుగకుండా చూడమని అభ్యర్థిస్తున్నాము. మరియు మెడికల్ గ్రౌండ్స్ లో ట్రాన్స్ఫర్ వెసులుబాటు పొందే వారి కోసం జిల్లా స్థాయి లో ఒక ఒక కమిటీ ఏర్పరచాలి 3. హేతుబద్ధీకరణ తరువాత మిగులు ఉద్యోగుల పై స్పష్టత హేతుబద్ధీకరణ ద్వారా అన్ని డిపార్టుమెంట్ల నుంచి మిగిలిన ఉద్యోగులకు ఏ విధంగా పోస్టింగ్ ఇస్తారు వారికి డిపార్ట్మెంట్ మైగ్రేషన్ లేదా డెప్యూటేషన్ వారి జీత భత్యాలు అలెవెన్సులు అన్ని అంశాలపై సరి అయినా క్లారిటీ ఇవ్వాలని కోరుచున్నాము.4. ప్రమోషన్లు మరియు నోషనల్ ఇంక్రిమెంట్స్ పై ప్రకటన సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్లు,నోషనల్ ఇంక్రిమెంట్స్ తక్షణమే ప్రకటించాలి లేని పక్షం లో తక్షణమే ఒక రాష్ట్ర స్థాయి కమిటీ ని ఏర్పాటు చేసి విధి విధానాలు మరియు టైం లైన్స్ ప్రకటించమని కోరుచున్నాము .బి. జాన్ క్రిస్టోఫర్గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ అసోసియేషన్జనరల్ సెక్రటరీ కాకినాడ జిల్లా ప్రసాద్ జనరల్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జగ్గంపేట యూనిట్ ఏ. దినేష్ఇంజనీరింగ్ సెక్రటేరియట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాకినాడ జిల్లా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ ముందు హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ. బి. కృష్ణారావు

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం చల్లపల్లి పంచాయితీ కార్యదర్శి ఎస్ టి మహిళ మృతి ఈ ప్రాంతంలో తీవ్ర సంచలనం రేకెత్తించింది. ఉప్పలగుప్తం ఎంపీపీ భర్త వైస్సార్సీపీ నాయకుడు దంగేటి రాంబాబు వేధింపులు వల్ల ఆత్మ హత్య చేసుకున్న ఆరోపణలు పై అనేక సంఘాల నాయకులు ఆంధోళన చేపట్టారు. చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి రొడ్డా భవాని ఆత్మ హత్య కేసు లో అప్పటి స్థానిక వైసిపి మంత్రి అండదండలతో ఆయన ఒత్తిడి మేరకు దంగేటి రాంబాబు ను కేసు నుండి తప్పించారాని జాతీయ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేసారు. ఈ నేపధ్యంలో జాతీయ ఎస్టీ కమిషన్ ఆదేశాలు మేరకు మంగళ వారం హైదరాబాద్ జాతీయ ఎస్టీ కమిషన్ దిల్ కుషా గెస్ట్ హౌస్ లో కమిషన్ విచారణ ముందు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు హాజరు అయ్యారు, కేసు పూర్వ పరాలు అడిగి తెలుసుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ జాతవ్ హుస్సేన్ కేసు పునర్విచారణ చేయాలి అని ఆదేశాలు జారీ చేసారు.జాతీయ ఎస్టీ కమిషన్. విచారణ కు హాజరైన బాధితుడు రొడ్డాచ భవాని భర్త వెంకటేశ్వర రావు, రొడ్డా భవాని న్యాయ పోరాట సమితి కన్వీనర్ బొంతు రమణ ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకులు మొగిలి మల్లయ్య తదితరులు .పాల్గొన్నారు.

## రూరల్ సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కరించండి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జివిస్డబ్ల్యూఎస్ రేషనలైజేషన్ మరియు బదిలీలు గూర్చి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులు.జాబ్ చార్టు అమలు గురించిన విన్నపములు బదిలీలు ప్రక్రియా సీనియార్టీ ప్రకారం పారదర్శకముగా నిర్వహించమని అభ్యర్ధన గురించి గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులమైన మేము అన్నీ శాఖల తరపున విన్నపము ఇస్తున్నాము. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ అన్ని శాఖల ఉద్యోగులకు ప్రమోషన్ ఛానెల్ కల్పించి స్పష్టమైన జాబ్ చార్ట్ ఇచ్చి సర్వీస్ రూల్స్ అమలు చేసిన తర్వాత మాత్రమే ట్రాన్స్ఫర్ పక్రియ జరపాలి.ట్రాన్స్ఫర్ ప్రక్రియ సీనియారిటీ, మెరిట్ జాబితాలు విడుదల చేసి సజావుగా పారదర్శకంగా జరిగే లాగున,ఏ ఒక్క అభ్యర్థికి నష్టం జరుగకుండా చూడమని అభ్యర్థిస్తున్నాము అని సచివాలయ ఉద్యోగులకి రావాల్సిన నోషనల్ ఇంక్రిమెంట్ మరియు పెండింగ్ అరియర్ వెంటనే క్లియర్ చేయాలి అని అన్నారు.నోషనల్ ఇంక్రిమెంట్స్ కొరకు తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేయవసిందిగా,రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా ఏర్పడిన మిగులు సిబ్బందిని ప్రభుత్వం ఏ విధంగా వినియోగించు కుంటుంది అనే విషయం పై స్పష్టత ఇవ్వాలి.అలాగే బదిలీ ప్రక్రియలో ఉద్యోగులు సొంత మండలాల్లో పని చేసుకునేందుకు అవకాశం కల్పించాలి. పిఠాపురం మండలం లో పని చేయుచున్న గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులమైన మేము మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయిన మీ ద్వారా ఈ న్యాయపరమైన విన్నపములను ప్రభుత్వానికి విన్న వించుకొనుచున్నాము.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, కే.ఎన్.వి.ఎమ్.రావు, పిఠాపురం మండల సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, మండల కార్యదర్శి జి.రాజు, మిరియాల సురేష్, కోశాధికారి కే దుర్గాప్రసాద్, ఎన్ కాశీ విశ్వనాథ్, ప్రశాంత్ బి, ఎస్ కిరణ్, వీరలక్ష్మి, మౌనిక, వినోద్, రాజశేఖర్, మనోహర్,చక్రి, జె.వి ప్రసాద్, పిఠాపురం మండల సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం పట్టణంలో సాధ్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సాధ్య ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో సాధ్య ఫౌండేషన్ కన్నబత్తుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు నిర్వహిస్తున్న సాధ్య ఫౌండేషన్ మరో అడుగు ముందుకు వేస్తూ నూతనంగా పిఠాపురం పట్టణంలో సాధ్య ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్రావు విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలని ఆలోచన కలిగి ఉండడం గొప్పదని కానీ నిర్వహించడం చాలా బాధ్యతతో కూడుకున్నదని అటువంటి బాధ్యత నిర్వహిస్తున్న కన్నబత్తులు అనిల్ కుమార్ తను ఉద్యోగం నిర్వహిస్తూ ఓల్డ్ ఏజ్ హోమ్మలను కూడా నిర్వహించడం ఆనందదాయకమన్నారు.అనంతరం సాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు కన్నాబత్తుల అనిల్ కుమార్ మాట్లాడుతూ నా జీవితంలో ఒక సంఘటన చూసి చలించిపోయానని దాని ద్వారా ఎటువంటి వృద్ధులు కూడా అలాంటి బాధలు పడకూడదని పెద్దాపురంలో ఒకటి నిర్మించామని ఇప్పుడు పిఠాపురంలో ఏర్పాటు చేశామని దీనికి విచ్చేసిన అతిరథ మహారాజులకు మరియు జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు పట్టణ ప్రముఖులు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతు జగ్గంపేట జనసేన ఇంచార్జి రమేష్ గారు తన సొంత ఖర్చులతో గత ఎన్నికల అన్నంతరం నుండి నిర్విరామం గా కొనసాగి స్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాధపు వీరబాబు, కురుమళ్ల నాగేశ్వరావు, గంధం శ్రీను,సత్తి సోమరాజు ,అంకం ఓం, కనకరాజు, గండికోట శ్రీను,శ్రీమన్నారాయణ ,ముత్యాల వెంకట రాజు,డ్రిల్ల్ మాస్టారు ఇతరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లి లో పలు సమస్యలపై చర్చ

ప్రజా భూమి జగ్గంపేట

జగంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఉన్న పలు సమస్యలను జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కి స్థానికులు తెలియజేశారు. ఇటీవల పలు శుభకార్యాలలో పాల్గొనడానికి గ్రామానికి విచ్చేసిన జగంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారిని స్థానికులు కలిసి పలు సమస్యలను వివరించారు దీనిపై సానుకూలంగా స్పందించి త్వర తగిన అధికారులతో మాట్లాడి పనులు పూర్తయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సుంకర శ్రీనివాస్, దాడి మణికంఠ, నార్ల దినేష్, సుంకర తారక్, గోలాగని లోవరాజు, మాదారపు వీరబాబు, కుంచె రాజు ఇతరులు పాల్గొన్నారు



## భూదాన భూములను తక్షణమే జిరాయితీ భూములుగా మార్చాలి

ప్రజా భూమి కిర్లంపూడి

గత 40 సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూదాన భూములను తక్షణమే జిరాయితీ భూములుగా మార్చేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని కిర్లంపూడి మండలంలోని పలువురు రైతులు తహసీల్దార్ జె చిరంజీవికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో మా ఆధీనంలో ఉన్న భూదాన భూములను 22 ఏ జాబితాలో చేర్చి జిరాయితీ భూములుగా మార్చి హక్కుదారు రైతులకు అప్పచెబుతామని అప్పటి రెవిన్యూ మంత్రి ప్రకటించడం జరిగిందన్నారు.మా ఆధీనంలో ఉన్న భూములను నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల అన్ని విధాలా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.తమ పూర్వీకుల నుండి తమ ఆధీనంలో ఉన్న భూములను నిషేధత భూముల జాబితాలో చేర్చడం వల్ల క్రయ,విక్రయాలు నిలిచిపోయా యన్నారు.తమ భూములపై బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకోవడం జరిగిందని, నిషేధిత భూములు జాబితాలో చేర్చడం వల్ల బ్యాంకు సిబ్బంది రుణాలు రీ షెడ్యూల్ చేయకపోవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రైవేట్ బ్యాంకులను ఆశ్రయించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో అన్ని విధాలా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.దీనివల్ల తమ పిల్లల చదువులతో పాటు, పిల్లల వివాహాలు నిలిచిపోయి తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.కొంతకాలంగా అధికారులు చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ ఆధీనంలో ఉన్న భూదాన భూములను జిరాయితీ భూముల జాబితాలో చేర్చి తమ కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని తహసీల్దార్ చిరంజీవి,డిప్యూటీ తహసీల్దార్ సాయిలను కోరారు.

## వ్యవసాయ రంగంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించడంలో డ్రోన్ టెక్నాలజీ కీలకం కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కర్నూలు వారి డ్రోన్ టెక్నాలజీ వ్యవసాయ రంగంలో పెట్టు బడి ఖర్చులను తగ్గించ డంలో కీలకంగా మారిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లో వ్యవసాయ అధికా రులు ట్రిబుల్ ఐటీ ప్రతిని ధులతో సమావేశం నిర్వ హించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కర్నూలు ట్రిబుల్ ఐటి వారు ప్రభుత్వాల ఆధీనంలో సాంకేతిక విద్య, ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ, కం ప్యూటర్ సైన్స్, మరియు ఇతర సంబంధిత రంగాల్లో అనుభవజ్ఞులైన నైపుణ్య వంతులైన తయారు చేస్తూ ఇన్స్టిట్యూట్ ఆధునిక సాంకేతికతతో కూడిన శిక్షణను అందించడం జరుగుతుందన్నారు ఇప్పటికే కోన సీమ జిల్లాలో డ్రోన్ టెక్నాలపై వీరు స్ప్రేయింగ్ స్పైడర్ , కెమెరా ,థర్మల్ స్కానింగ్ తదితర శిక్షణ కార్యక్రమాలు నిర్వ హిం చారన్నారు. ఈ యొక్క పైలెట్ విజయవంతం అయితే జిల్లావ్యాప్తంగా అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయడం జరుగుతుంద న్నారు డ్రోన్ టెక్నాలజీ లో విత్తనాలు నాటడం నాట్లు వేయడం సాగు క్షేత్రాలలో చీడపీడలు తెగుళ్ల గుర్తింపు కొరకు థర్మల్ స్కానింగ్, కెమెరాలు ద్వారా పరిస్థి తులను అంచనా వేయడం ఎరువులు క్రిమిసంహారక మందులు స్ప్రేయింగ్, పంటల సాగు క్షేత్రాలలో పది రోజులకు ఒకసారి డ్రోన్ సహాయంతో క్రిమి కీటకాలు వ్యాప్తి చెందకుండా పంటల వృద్ధి విధానాలు, అంచనా వేస్తూ సస్యశ్యామలంతో పంటలు అధిక దిగుబడులు సాధించేలా ఆధునిక టెక్నా లజీతో పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. గోధుమ, వరి, ఆక్వారంగాలలో ఈ డ్రోన్ టెక్నాలజీని వినియోగి స్తున్నారన్నారు.ఒకే మండలంలో పదేసి ఎకరాలు పక్క పక్కన గుర్తించి నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ట్రిబుల్ ఐటీ డివిజనల్ మేనేజర్ కే కృష్ణ నాయక్ నరేష్ బాబు నాగరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిడబ్ల్యుజెయు జిల్లా అధ్యక్షులకు సత్కారం

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎ పి డబ్ల్యు జె యు ప్రింట్ మీడియా ఆధ్యక్షులుగా ఎం ఎన్ వి ప్రసాద్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు గా కొర్లపాటి ప్రదీప్ నియమితుల అయిన సందర్భంగా ఆంధ్ర తెలం గాణా ఐక్య కాపునాడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కె బి ఆర్ నాయుడు సారథ్యంలో మంగళ వారం అమలాపురం లో ఘనంగా సన్మానిం చారు. నూతన జిల్లా ఆభివృద్ధికి మీడియా ప్రాముఖ్యత ఎంతో అవసరమని సేవాదృక్పథంతో నూతనంగా ఎన్నికైన మీడియా నాయకులు పనిచేయాలని వారు సూచించారు. మీడియా మిత్రులందరిని కలుపుకుని అభివృద్ధి పనులకు ముందుండి జిల్లా అభి వృద్ధికి తోడ్పడనున్నట్టు సన్మాన గ్రహితులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణా ఐక్య కాపునాడు అధ్యక్షుడు పెబ్బిరెడ్డి శ్రీవెంకటేశ్వర రావు రైతునాయకులు సలాది వెంకటానందం యెరుబండినాని పత్తి సాంబశివరావు పోలిశెట్టి దొరబాబు అరంపల్లి ముత్యాలు నక్కా శ్రీ హరి అట్టడి రవికుమార్ పోలిశెట్టి దొరబాబు నల్లా విష్ణుమూర్తి కె వి రత్నాలు గోకర కొండ గంగన్న స్వామినాయుడు గారపాటి పండుబాబు అప్పన రామకృష్ణ రెడ్డి బాబు కల్వకొలను వెంకటేశ్వర రావు కొండేపూడి సత్యనారాయణ రంబాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ కు కేంద్ర మంత్రి ప్రశంసలు

### మంత్రి సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల కితాబు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. అమరావతిలో జరిగిన సమావేశంలో ఇందుకు వేదిక అయింది. సుభాష్ ఎలా ఉన్నారు అంటూ ఆప్యాయంగా తొలుత క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఇటు ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా చాలా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని విన్నాను చాలా ఆనందం అనిపించింది. మీ సేవా నిరతిని ఎప్పటిలాగే కొనసాగించండి. ప్రజల్లో మీ సేవా కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి శభాష్ అంటే భుజం తట్టి ప్రశంసించారు. ఆద్యాంతం చిరునవ్వు చిందిస్తూ వీరి ఇరువురి సంభాషణ కొనసాగింది. అనంతరం శాఖపరమైన కొన్ని అంశాలకు సంబంధించి కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి సుభాష్ తీసుకెళ్లారు. కేంద్రమంత్రి స్పందిస్తూ త్వరలోనే మరోసారి కలిసి అభివృద్ధిపై చర్చించుకుందాం అని అన్నారు. ఈ ఆసక్తికర సంఘటనను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తికరంగా గమనించడం విశేషం.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన కాజులూరు విద్యార్థిని రామలక్ష్మి

ప్రజాభూమి,కాజులూరు.



మండల కేంద్రమైన కాజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వాసిరెడ్డి రామలక్ష్మి ట్రిపుల్ ఐటి నూజివీడు కి ఎంపికైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి మీడియాకు తెలియజేశారు. ఈమేరకు మంగళవారంఆయన మాట్లాడుతూ ఇదే విద్యార్థినికి ఇటివల రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డు కూడా ఇచ్చి సత్కరించిందని తెలియజేశారు. అవార్డుతో పాటు 20 వేల రూపాయలు నగదు, మెడల్ తోపాటు ప్రశంసా పత్రం జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి, పలువురు ప్రజాప్రతినిధుల చేతులమీదుగా అందంజేసారని తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అమ్మాయిని స్ఫూర్తిగా తీసుకొని మరింత ప్రగతిని సాధించడం ద్వారా తల్లిదండ్రులకు, పాఠశాలకు తద్వారా గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని మూర్తి ఈసంధర్భంగా పిలుపునిచ్చారు. ఈ అమ్మాయిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యాశాఖాధికారులు డేవిడ్ , జాన్ లు ,పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి స్టాఫ్ సెక్రటరీ కె. హరినాథ్,షేక్ వలీ భాషా, రాజేశ్వరీదేవి, విషయం తెలిసిన స్థానిక నేతలు తదితరులు విద్యార్దిని రామలక్ష్మి ని ఈసంధర్భంగా అభినందించారు.

## మస్కట్పల్లి ఇరుక్కుపోయిన లంక గౌరీ తిరిగి రప్పించేందుకు

## జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిని విశ్వేశ్వరరావు కృషి

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం

పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన లంక గౌరీ కుటుంబ పోషణ నిమిత్తం మస్కట్ వెళ్లి అక్కడ ఎటువంటి.పనులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న జిల్లా బీజేపీ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు బీజేపీ నాయకురాలు పురందేశ్వరి దృష్టికి తీసుకువెళ్లి స్వదేశానికి గౌరీ ని స్వదేశానికి తీసుకువచ్చారు..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర రావు తన సొంత సొమ్మును గౌరీ ని ఇండియాకు తీసుకువచ్చేందుకు అందచేశారు. స్వదేశానికి వచ్చిన గౌరీ మీడియాతో మాట్లాడుతూ తాను.మస్కట్ లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని తన కష్టాలు తెలుసుకుని తనను స్వదేశానికి తీసుకువచ్చిన జిల్లా అధ్యక్షులు విస్వేశ్వరరావు కు,బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు



## ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 17,994 కోట్లతో వార్షిక బడ్జెట్ :కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం

ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానురూ. 17,994 కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని,గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ 3,706 కోట్లు అద నంగా ప్రతిపాదించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీ ఎల్ ఆర్ సి) సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకర్లు సమన్వయంతో గేదెలు ఆవులు నిర్వహణ కొరకు రుణాలు సమృద్ధిగా అం దించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల డిపాజిట్ నిధులు వారి యొక్క ఆర్థిక అవసరాలకు విని యోగించుకునేందుకు బ్యాంకర్ల అవకాశం కల్పించాలని సూచిం చారు. టిడ్కో రుణాలు మూడు ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో అందిం చాలని సూచించారు. బ్యాంకర్ల సమావేశాలకు ప్రభుత్వ పథకాల అమలు తీరుతనులపై పూర్తి అవగాహన ఉన్న బ్యాంకు అధికారులు మాత్రమే హాజరయ్యేలా ప్రాంతీయ మేనేలజర్లు ప్రత్యేక చొ రవ తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను




సమర్థవం తంగా అమలు చేస్తూ ప లవంతమైన సమీక్షలు ద్వారా అర్హులందరికీ రుణాల కల్పన, ఆర్థిక అక్షరాస్యత పై అవగా హన పెంపొందిస్తూ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఆయన సూచించారు 2025- 26 ఆర్థిక సంవ త్సరానికి ప్రాధాన్య రంగానికి రూ.15,472 కోట్లు, మిగిలిన రంగాలకు రూ 2,523 కోట్లు కేటా యించడం జరిగింద న్నారు. వినియోగదారుణ్ని ఉత్పత్తిదారునిగా చేసే పీఎం సూర్యఘర్ విస్తృత అవగాహన కల్పించాల న్నారు.ప్రజా సంక్షేమం, ఆర్థిక ప్రగతి సమగాభి వృద్ధి లక్ష్యంగా ప్రభు త్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల ను విజయవంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమన్నారు.. ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 17,994 కోట్ల వార్షిక ప్రణాళిక లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకు నేందుకు బ్యాంకులు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో2025-26 వార్షిక ప్రణాళికను ఆవి ష్కరించారు. . సేంద్రియ వ్యవసా యానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉందుకొని రైతులకు రుణాలు మంజూరు చేయాల న్నారు. జిల్లా స్థూల విలున జోడింపును పెంచేందుకు పశు సంవర్ధక, కొబ్బరి కోకో ఉద్యాన రంగాల్లో మంచి అవకాశాలున్నాయ న్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ప్రతి గ్రామంలోనూ పెద్దఎత్తున ఉద్యాన పంటల సాగు దిశగా రైతులను ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ జోగుళ్ళ వేగేశ్వరరావు మాట్లాడుతూ రూ 14, లక్షల 60 వేల డ్వాక్రా నిధులు దుర్వినియోగంపై ఆరా తీయగా సంబంధిత ఎస్బిఐ అధికారులు సమాధానం ఇస్తూ 16 మంది డ్వాక్రా సంఘాలకు నిధులు మంజూరు సందర్భంలో బీమా సౌలభ్యం కలిగించడం జరిగిందని మూడు నెలల కాలువలో తిరిగి సంఘా లకు ఆయా నిధులు జమ చేయడం జరుగు తుందని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 2025- 26 పొటెన్షియల్ వార్షిక క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్క రించారు. ఈ కార్యక్ర మంలో ఆర్బిఐ జోనల్ అధికారి గిరిధర్, యు బి ఐ రీజినల్ మేనేజర్ రంగయ్య నాయుడు, జిల్లా స్థాయి అధికారులు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు కల్పించాలి:ఆర్డీవో అఖిలకు వినతిపత్రం

ప్రజాభూమి,రామచంద్రపురం.



గ్రామ సచివాలయ ఉద్యోగులలో ఇప్పటికీ కొన్నిడిపార్మెంట్లో పలువురికిప్రమోషన్ ఛానెల్ చూపలేదని ప్రభుత్వం వెంటనే అన్ని డిపార్మెంట్లుకు చెందిన వారికి సీనియర్టీ ప్రకారం ప్రమోషన్స్ కల్పించి ఆ తర్వాత మాత్రమే రేషనలైజేషన్ చేయాలని రామచంద్రపురం మండల సచివాలయ ఉద్యోగులు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ కలిసి తమ డిమాండ్లుతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు .ఈమేరకు మంగళవారం ఇక్కడకు విచ్చేసిన పలువురు గ్రామ సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ సీనియారిటీ జాబితా విడుదల చేసి దాని ప్రకారం పారదర్శకంగా బదిలీలు జరపాలని ,సొంత మండలం లో 5 సం.లు పూర్తయిన వారు వేరే మండలం బదిలీ తప్పని సరి అనే నిబంధన సవరించాలని ,వార్డు సచివాలయ ఉద్యోగులకు జీవో నెంబర్ 5 ని సవరించి జీవో6 ఇచ్చినట్టుగానే, తమకు కూడా నేటివ్ మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే సచివాలయ ఉద్యోగులు ముఖ్యంగా మహిళా ఉద్యోగులు వేరే మండలానికి తప్పనిసరి బదిలీ వల్ల విధి నిర్వాహణలో పలు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఈసంధర్భంగా తెలిపారు.ఏ ప్రభుత్వ ఉద్యోగులకి లేని సొంత మండల నిబంధన తమకే ఎందుకని ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. అదేవిధంగా నోషనల్ ఇంక్రిమెంట్స్ కు సంబంధించిన ఉత్తర్వులు , పెండింగ్ లో ఉన్న బకాయి సొమ్ములు వెంటనే విడుదల చేయాలని ఈసంధర్భంగా కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుదాం

### టిటిపి నేత మంత్రి తండ్రి సత్యం

ప్రజాభూమి,రామచంద్రాపురం.

పార్టీ సంస్థాగత ఎన్నికల కోసం నియమించబడిన కమిటీలు, అనుబంధ సంస్థల శ్రేణులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని తెలుగుదేశం నాయకులు , మంత్రి తండ్రి సత్యం ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామచంద్రపురం నియోజవర్గ ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు రిమ్మలపూడి వేణుగోపాల్ దొర ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలం పూర్తయిన సందర్భంలో ఘనంగా సుపరిపాలన తొలి అడుగు సంబరాలు జరుపుకున్నామని, అదే ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను కలుపుకుని ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏడాదిలోపే అమలుచేసి ప్రజల




వ ం న ్న న ల ం ఏ ా ం దా వ ం ని వివరించారు. పార్టీకు వ ్ర నా ద ం ల్లై న కార్యకర్తలను వార్డు, గ్రామ స్థాయి నుంచి చైతన్యపరచి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కా ర్య క్ర మా లు ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, రిమ్మలపూడి వేణుగోపాల్ లు మాట్లాడుతూ క్లస్టర్ ఇన్చార్జిలు,యూనిట్, బూత్ ఇన్చార్జిలు, అనుబంధ కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పి4కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### విజన్ 2047 పై నియోజకవర్గస్థాయి సమావేశాలు వారం రోజుల్లో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి.**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



విజన్ 2047 నియోజకవర్గ స్థాయి సమావేశాలను వారం రోజుల లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం మిషన్ 2047, పి4 లపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ.... పి4 కార్యక్రమం లో భాగంగా మార్గదర్శ్యల ఎంపికపై దృష్టి పెట్టాలని సూచించారు. మార్గదర్శి, బంగారు కుటుంబాల జాబితాను రూపొందించాలన్నారు. సేవాభావం కల మార్గ దర్శులను గుర్తించాలని, ప్రభుత్వం ఉన్నత ఆశయంతో రూపకల్పన చేసిన కార్యక్ర మానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. విజన్ 2047 పై ప్రతి నియోజక వర్గంలోనూ సమావేశాలు నిర్వహించాలని, ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక రివ్యూ ఫార్మేట్ రూపొందించుకోవాలని, ఆ మేరకు తగిన లక్ష్యాలు నిర్దేశించుకుని సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

ఆగస్టు 15న డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభం

జీవో 57 ప్రకారం ప్రభుత్వం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను నోటిఫై చేసిందని, ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు జడ్పీ భవనం లో (పాత గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం) కొవ్వూరు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం, లాలాచెరువు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజమహేంద్రవరం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వీటిని ఆగస్టు 15న ప్రారంభించనున్నామని కలెక్టర్ తెలిపారు. జీవో 58 ప్రకారం.. డివిజనల్ పంచాయతీ అధికారి (డి ఎల్ పి ఓ) విధులు, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ విధుల పర్యవేక్షణ, గ్రామీణ నీటి సరఫరా శాఖ విధులు, గ్రామ వార్డు సచివాలయాల పర్యవేక్షణ విధులు మొదలైన వాటిని డివిజనల్ అభివృద్ధి అధికారులు నిర్వహించనున్నారని చెప్పారు. భవిష్యత్తులో అన్ని సంక్షేమ శాఖల పర్యవేక్షణ బాధ్యతలను డి డి వో లకు అప్పగించనున్నారని తెలియ జేశారు. ఇప్పటికే డిఎల్పివోలు లేని డివిజన్లకు డి డి ఓ లని ఇన్చార్జి డిఎల్పిఓగా నియమిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఐదు డిఎల్పిఓ పోస్టుల్లో కూడా డిడిఓ లను ఇన్చార్జిలుగా నియమించారనీ తెలిపారు. జీవో 57 ప్రకారం అసిస్టెంట్ డైరెక్టర్, డ్వామా క్లస్టర్ ఆఫీసును డిడివో ఆఫీస్ లో విలీనం చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డివిజనల్ అభివృద్ధి అధికారులు (డిడివోలు) ఏ . స్లీవా రెడ్డి, పి .వీణ దేవి, ముఖ్య ప్రణాళిక అధికారి జేడి ఎల్. అప్పలకొండ, గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యవేక్షక ఇంజనీర్ బి ఎస్ గిరి, పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీర్ బాలకృష్ణ, డి ఐ పి ఆర్ ఓ కే . లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్

### ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదని అధికారులకు ఆదేశం

### జాయింట్ కలెక్టర్, ఎస్ పి తో కలిసి సైన్స్ మ్యూజియం సందర్శన

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరంలో ఈనెల 26వ తేదీన అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన జరగనుందని అనంతరం దివాన్ చెరువులో అటవీ అకాడమీ ప్రారంభోత్సవం ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరంలో స్థానిక మీడియాతో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి లు వస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను స్థానిక ఎస్పీ, టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ తో కలిసి స్వయంగా పరిశీలించడం జరిగిందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాదరణ ఉన్న నేత కావడంతో కార్యక్రమానికి ప్రజలు భారీగా వచ్చే అవకాశం ఉందన్నారు.. ఈ నేపథ్యంలో ఎటువంటి ఘటనలకు తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించామన్నారు. పుష్కర్ ఘాట్ లో శంకుస్థాపన శిలాఫలకం ఎక్కడ ఏర్పాటు చేయాలి, సభా వేదికను ఎక్కడ నిర్ణయించాలనే అంశాలపై అధికారులతో చర్చించామన్నారు. ఇప్పటికే అందుకు సంబంధించిన ఏర్పాటు చక చకా జరుగుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమానికి వచ్చిన సమయం మొదలుకొని సురక్షితంగా తిరిగి వెళ్లే వరకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. అంతకుముందు హెవలాక్ వంతెన, పుష్కర ఘాట్ ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు.అనంతరం రాజవోలు రహదారి మార్గంలో ఉన్న సైన్స్ మ్యూజియాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎస్పీ డి నరసింహా కిషోర్ లతో కలిసి పరిశీలన చేసి, అధికారులకి మంత్రి కందుల దుర్గేష్ సూచనలు చెయ్యడం జరిగింది.

# రక్తదానంతోనే ప్రాణదానం

## ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ శ్యామల రావు

ప్రజాభూమి, పులివెందుల



తల్లి జన్మ ఇస్తే రక్తదాత పునఃర్జన్మ ఇస్తారని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ పేర్కొన్నారు. పులివెందుల ప్రాంతం లోని స్టేట్ బ్యాంక్ ల మేనేజర్ ల ఆధ్వర్యం లో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని స్టేట్ బ్యాంక్ (మెయిన్) చీఫ్ మేనేజర్ శ్యామల రావు, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్, డాక్టర్ రాజేశ్వరి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు దాదాపు 30 మంది రక్తదానం చేసిన ఆయా బ్యాంక్ మేనేజర్ లు, సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందజే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు రక్తదానం చేయడం అలవరచుకోవా లని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం తోనే ప్రాణదానం చేసిన వారవుతారని, తల్లి జన్మ ఇస్తే రక్తదాత పునఃర్జన్మ ఇస్తారని అలాంటి రక్తదానం, దానాలన్నిటిలోను రక్తదానం ఎంతో గొప్పది,ఆరోగ్యం గా ఉన్న ప్రతి ఒక్కరు సంవత్సరం లో కనీసం 3 సార్లు అయిన రక్తదానం చేయడం ద్వారా గుండె జబ్బు లు, రక్తపోటు లాంటి వాటి నుండి సురక్షితమైన ఆరోగ్యవంతులు అవుతారన్నారు. ఈ కార్యక్రమం లో పులివెందుల టౌన్ శాఖ మైసూరా రెడ్డి, జె ఎన్ టి యు ఎస్ బి ఐ శాఖ నుండి పవన్ కుమార్ రెడ్డి, కోమన్నూతల ఎస్ బి ఐ శాఖ నుండి ఓబులేసు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, రక్తనిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్. బి ఆర్ . అంబేడ్కర్ మహా గురుకులం పాఠశాల పనులు

## పనులను పరిశీలిస్తున్న ఆర్ డి ఓ చంద్రమోహన్

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లె ఆచలానంద ఆశ్రమం పరిసర ప్రాంతం లో గల డాక్టర్. బి ఆర్ . అంబేద్కర్ మహా గురుకులంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో శరవేగంగా జరుగుతున్న నూతన రోడ్డు ,మౌలిక వసతులను పరిశీలించిన రెవెన్యూ అధికారులు, పంచాయతీ రాజ్ అధికారులు,ఎలక్ట్రికల్ అధికారులు గురుకులం పాఠశాలను ఇవాళ మరొక్కసారి సందర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ చంద్రమోహన్ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర శేఖర్, డిప్యూటీ ఇంజనీర్ మధు, డిప్యూటీ తహశీల్ధార్ జాన్సన్, ఎలక్ట్రికల్ ఏ ఈ మరియు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బా రెడ్డి మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరం - సీఐ. నర్సింహులు

ప్రజాభూమి, వేంపల్లె



మైనర్ పిల్లలు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని సీఐ. నర్సింహులు, ఎస్ఐ లు రంగారావు, తిరుపాల్ నాయక్ లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో, రాజీవ్ కాలనీ సమీపంలో, హనుమాన్ జంక్షన్ వద్ద వాహనాల రికార్డుల తనిఖీలు చేపట్టారు. రికార్డులు , లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. ద్వి చక్ర వాహనాలు నడుపుతున్న చిన్న పిల్లలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సీఐ సూచించారు. చిన్న పిల్లల కు వాహనాలు ఇవ్వడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, మద్యం తాగి వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. అనంతరం తోపుడు బండ్ల వ్యాపారులుకు ట్రాఫిక్ పై పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కిరణ్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యం

## - రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్

ప్రజాభూమి, వేంపల్లె



స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యం గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని వేంపల్లె పట్టణానికి చెందిన రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలసి గిరిజన సంక్షేమంపై ఆయనతో చర్చించారు. రాష్ట్రంలోని గిరిజన సమస్యలపైన , గిరిజన పాఠశాలల పైన విజిట్ చేయాలని ఆయనను కోరారు. అనంతరం రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్లందరూ కలిసి నారా లోకేష్ తో చర్చించారు. గిరిజన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్లుగా ఎంపిక చేసి 6 నెలలు అవుతున్నా దీనికి సంబంధించి జీవో విడుదల కాలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జీవో విడుదల చేస్తే గిరిజన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లుగా ప్రమాణ స్వీకారం చేసి రాష్ట్రంలోని గిరిజన సంక్షేమం కోసం పాటు పాడతామని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు గిరిజన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లు తెలిపారు.

# నగిరిగుట్టకు చెందిన అంకాల్ కు చైర్మన్ ఆర్థిక సాయం

ప్రజాభూమి, పులివెందుల



నగిరిగుట్ట 25 వ వార్డులో నివాసముంటున్న అంకాల్ అనే నిరుపేదకు మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్ 10,000 రూపాయలు ఆర్థికసాయాన్ని మంగళవారం అందజేశారు. అంకాల్ కు ఇద్దరు కుమార్తెలు, ప్రియా, అనూష లు ఉన్నారు. పెద్ద కుమార్తె ప్రియా పెట్రోల్ బంకులో పనిచేస్తూ ఇటీవల కాలంలో మృతి చెందింది. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ మల్లికార్జున ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం ని అందజేశారు. అలాగే రెండో కుమార్తె అనూష చదువుకయ్యే ఖర్చును నేనే భరిస్తానని కుటుంబ సభ్యులకు, తెలిపారు.

# నాటు సారా క్రయ,విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

ప్రజాభూమి, పులివెందుల



నాటు సారా, క్రయ విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ చాంద్ బాషా హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని నగిరిగుట్టలో నాటు సారా నిర్మూలన కై రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన నవోదయం 2.%ా% కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తహసిల్దార్ నజీర్ అహ్మద్,పులివెందుల అర్బన్ సీఐ చాంద్ బాషా, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి, ఎస్సై నారాయణ లు నాటు సారా నిర్మూలన పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులను నాటు సారా రహిత పులివెందుల గా తీర్చే దిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారన్నారు. నాటు సారా నిర్మూలనకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని, నాటు సారా క్రయ,విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మట్కా,పేకాట, క్రికెట్ బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై గట్టి నిగా ఉంచామని అలాంటి వారిని పై కేసు నమోదు చేయడమే కాకుండా ఎక్కువ కేసులు ఉన్నవారికి పీడీ యాక్ట్ అమలు చేసి జిల్లా బహిష్క రణ కూడా చేస్తామని హెచ్చరించారు.కావున ఎలాంటి ఆ సాంఘిక కార్యక్రమాలు పాల్పడరాద న్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం :జెడిఎ చంద్రా నాయక్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం అచ్చవెల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం వ్యవసా య అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడిఎ చంద్రా నాయక్ పాల్గొని రైతులకు సూచనలు సలహాలు అందించి నట్లు మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి తెలిపారు.ఈ సంధర్భంగా జెడిఎచంద్రా నాయక్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చి రైతులను తీర్చి దిద్దడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఇందులో భాగంగానే వారం లో రెండు రోజులు చొప్పున ప్రతి మంగళవారం , బుధవారం ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామం చొప్పున సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు.ప్రతి రైతు ప్రతి పథకం లబ్ది పొందేలా అవగాహన కల్పించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమము యొక్క ఉద్దేశ్యం అన్నారు. అలాగే ప్రతి రైతు పురుగు మందులు,ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెళ కువలు రైతులకు వివరించారు.వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ అనుమతి పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసి నగదు బిల్లు పొంది భద్రపరచుకో వాలి అన్నారు.గ్రామాల్లోకి అనామక వ్యక్తులు వచ్చి ఏవైనా అమ్ముతుంటే తమ దృష్టికి తీసుకువస్తే అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.సూక్ష్మ పోషకాల ప్రాధాన్యత గురించి రైతులకు వివరించి వాడే విధానం లో మెళకువలు తెలిపారు. అనంతరం వేరుశనగకు ప్రత్యామ్నా యంగా కంది పంట సాగు చేయాలనీ తెలిపారు. కంది పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఉచితంగా కందులు మినికిట్స్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో కంది పంట సాగు చేసే రైతులకు కందుల మినికిట్స్ పంపిణి చేశారు. ఏ డి ఏప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మినికిట్స్ తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంట సాగు చేయాలి అని తెలిపారు. వ్యవసాయ అధికారి చెన్నా రెడ్డి పత్తి సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. అనంతరం రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లొ రైతులు, రైతుసేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం లేని జగన్... బాధ్యతలు అసలే లేవు: కని పెంచిన తల్లినే మరిచిన వైయస్ జగన్

## శాసనమండలి సభ్యులు భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మానవత్వం లేని వ్యక్తి ఉన్నాడు అంటే అది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని, పల్నాడు జిల్లా పర్యటనలో జగన్ వాహనం కింద సింగయ్య అనే వ్యక్తి పడి మృతి చెందితే, జగన్ స్పందించకపోవడం మానవ త్వం లేదనడానికి నిదర్శనం అన్నారు. చిగువరకు సింగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించకపో గా ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నారని మండిప డ్డారు. అంతేకాకుండా కనిపించిన తల్లి విజయమ్మ ను కోర్టుకు లాగి ఇంటి నుంచి గెంటేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. అలాగే తను జైల్లో ఉన్నప్పుడు తన చెల్లి షర్మిల తన కోసం ఓదార్పు యాత్ర చేస్తే తనను పట్టించుకపొగ, ఆమెపై సోషల్ మీడియాలో తన అనుచరులతో అసభ్యకర పోస్టు లను పెట్టి ఆమెను ఎంతగానో అవమానపరిచారు అన్నారు. మరొక చెల్లి వివేకానంద రెడ్డి హత్య చేసిన నిందితులను శిక్షించాలని వేడుకుంటున్న ఇంతవరకు కనికరించకపోవడం చూస్తే జగన్ కు మానవతా విలువలు ఏమాత్రం ఉండాయో రాష్ట్ర ప్రజలకు అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం జగన్ పర్యటనను అడ్డుకుంటుందని సిగ్గులేని మాటలు అంటున్నారని గత వైకాపా ప్రభుత్వంలో జగన్ అధికారంలో ఉన్నప్పుడు కుప్పం నియోజకవర్గ శాసన సభ్యులైన చంద్రబాబు నాయుడు బెంగళూ రు నుండి కుప్పానికి వెళ్లే సమయంలో అప్పటి డీఎస్పీ సుధాకర్ ద్వారా వెళ్లనీయకుండా చేయడం గుర్తు లేదా అని ఆయన ప్రశ్నించారు. యువగళం పాదయాత్ర చేపట్టిన నారా లోకేష్ కు అడుగడుగు నా అడ్డంకాలను సృష్టించడం రాష్ట్ర ప్రజలు, తెలుగుదేశం నాయకులు మరిచిపోలేదన్నారు. నంద్యాల జిల్లాలో పర్యటన చేస్తున్న చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టలేదా అని ఆయన ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజల సమస్యలపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు,ర్యాలీలు చేయకుండా ఆపారన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని అధికారంలోకి వచ్చేదానికి ఎంతటి కుతంత్రాలైనా చేస్తాడని వీటన్నిటిని రాష్ట్ర ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైసూరా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 6 విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన సచివాలయ ఉద్యోగులు

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సచివాలయ ఉద్యోగులు

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులు సొంత మండలం లో పని చేయకూడదు అని జీవో నెంబర్ 5ను తీసుకురావడంతో ఆ జీవో వల్ల తమకు ఇబ్బందులు ఎదుర్కొంటామని సచివాలయ ఉద్యోగులు తమ గోడును విన్నవించుకోవడానికి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు అయితే ఎమ్మెల్సీ ఇంటిలో అందుబాటులో లేకపో వడంతో ఆయన సతీమణి ఉమాదేవికి వినతి పత్రం అందజేశారు. చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి గ్రామ వార్డు సచివాలయ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తో మాట్లాడి సచివాలయ సిబ్బందికి ఎదురయ్యే సమస్యలు గురించి వారికి వివరించా రు. అలాగే ఈ విషయమై మంత్రులతో చర్చించడం తో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఐదు ను తొలగించి మున్సిపాలిటీ లో పనిచేస్తున్నటువంటి సచివాలయ సిబ్బందికి ఎల్లంత మున్సిపాలిటీలోని ఒక సచివాలయం నుండి మరొక సచివాలయం కు బదిలీ అవుటకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 6 ను ను విడుదల చేసిం ది. ఈ సవరణ చేసేందుకు కృషిచేసిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డిని సచివాలయ ఉద్యోగులు దుశ్శాలవతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# హిందూయేతరులకు దేవస్థానం గదులు కేటాయించవద్దు - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాల్లో ప్రసిద్ధి గాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన గండి క్షేత్రం దేవస్థానంలో ఈ నెల 26 న నిర్వహించే వేలం పాటలో హిందూయేతరులకు దేవస్థానం గదులు కేటాయించవద్దని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం గండి దేవస్థానం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకట సుబ్బయ్య, ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ లకు బీజేపీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు విలేకరుల తో మాట్లాడుతూ కొంతమంది స్వార్థపూరితం కారణంగా దేవాలయం వద్ద అద్దెకు గదులను తీసుకుని అన్యమ తస్తులకు ఇవ్వడం వల్ల దేవస్థానం అపవిత్రం అవుతోందని చెప్పారు. ఎండోమెంట్ యాక్ట్ పద్ధతి పరంగా గదులకు వేలంపాట జరగాలని అన్నారు. ఆలయ పవిత్రతకు భంగం కలిగితే బీజేపీ చూస్తూ ఊరుకోదని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్ర రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుష్మా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, పి. ప్రసాద్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సోము దశరథ రాయల్, ఎర్రబోయిన రవి యాదవ్, ముద్ది శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



జనసంఘ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మంగళవారం పులివెందుల మండలం ఎర్రబల్లి హరిజన వాడ గ్రామంలో ఆయన చిత్రపటానికి శ్రీరాములు, ఉపేంద్ర ,అనిల్ కుమార్, లు పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు.బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు మాట్లాడుతు జమ్మూ కాశ్మీర్ భారతలో ఒక భాగమని ఆనాడే పోరాడిన వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ అని తెలియ జేశాడు.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సంస్కృతి నచ్చక ఆయన బయటకు వచ్చాడు అన్నారు.శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తం గా సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన ఆశలను సాధించడానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నాడు అన్నారు.ఆర్టికల్స్ త్రీ రద్దుచేసి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఒక గొప్ప వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఎర్రబల్లి దళితవాడలో పిల్లలకు పెద్దలకు స్వీట్లు పంచడం జరిగినది అన్నారు. అనంతరం మొక్కలు నాటడం ఎన్నో సేవా కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పులివెందుల రైతులపై దృష్టి పెట్టండి

## పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్రంలోని రైతుల అభివృద్ధికి ఉద్దేశించిన రాష్ట్రీయ కృషి వికాస్ యోజన,కృషోన్నతి యోజన లను పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ రెండు కేంద్ర ప్రాయోజిత పథకాలు రైతుల సంక్షేమం కోసం రూపొందించబ డ్డవి. వీటి క్రింద సాంకేతికత, మార్కెటింగ్, నిల్వ గోదాములు, వ్యవసాయ యంత్రాల ప్రోత్సాహం వంటి కీలక అంశాలపై ప్రభుత్వ దృష్టి పెట్టాలని కోరారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గ %శీ% వేంపల్లి మండలం లోని వేంపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ మునుపటి (2019-2024) వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు నష్టాలు తలెత్తుతున్నాయి. రైతుల నష్టాన్ని తగ్గించడానికి మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ పథకాలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. పులివెందుల నియోజకవర్గంలో అసలు ఈ పథకాల అమలు జరిగిందా? ఎవరికి ఎలాంటి లబ్ధి అందిందో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని, 21 జూన్ న రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.119, కోట్లు విడుదల చేసిందని పులివెందుల నియోజక వర్గానికి ఎంత వచ్చిందని ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పథకాల ప్రయోజనాలు ప్రజల వద్దకు చేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రైతులకు అండగా ఉండే ప్రభుత్వమే నిజమైన ప్రజాప్రభుత్వం అవుతుంది. రైతులను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా వారి జీవితా ల్లో వాస్తవిక మార్పు తీసుకొచ్చే చర్యలు ప్రభుత్వం చేపట్టాలని ధ్రువ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి, చక్రాయ పేట మండల అధ్యక్షులు రామకృష్ణ, రామాంజనే యులురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కిస్సాన్ సెల్ నాయకులు బద్రీనాథ్, జిల్లా నాయకులు వేమా రాజా,వేంపల్లి నాయకులు తిరుమలశెట్టి వేమయ్య, రాఘవయ్య,బిసి సెల్ నాయకులు ఉత్తన్న,తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం మండల వైసిపి అధ్యక్షులుగా పోరెడ్డి చెంచిరెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పోరెడ్డి చెంచిరెడ్డినియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా చెంచి రెడ్డి మాట్లాడుతూ తనను మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన నియోజక వర్గ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబు కు కృతజ్ఞతలు తెలిపారు మండలంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొని వస్తానని మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి అన్నారు.

## ప్రజల గొంతునొక్కినఎమర్జెన్సీ నేడు నరేంద్ర మోదీ నేతృత్వంలోవెలుగు దిశగా దేశం ఎమర్జెన్సీకి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా డా. ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం. దేశంలో ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనాపరమైన అరాచకం నుంచి నేడు దేశం ప్రజాస్వామ్య విజయం వైపుగా సాగుతోందని అన్నారు. 1975 జూన్ 25వ తేదీ దేశ చరిత్రలో మరిచిపోలేని చీకటి రోజుగా పేర్కొన్నారు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తన పదవిని కాపాడుకోవడానికి దేశ ప్రజాస్వామ్యాన్ని అణగ దొక్కుతూ ఎమర్జెన్సీ విధించారని గుర్తుచేశారు. 21 నెలల నాటి ఆ హయాంలో పౌరుల హక్కులు హరించబడ్డాయి, మీడియా గొంతు నొక్కివేయబడింది, వేలాది మంది నిర్దోషులు అక్రమంగా జైళ్లలో మగ్గారని అన్నారు. ఇది నియంత పాలనకు ప్రతీక.. ఆ అరాచకాలను ప్రజలు మరువలేరు, అన్నారు ఏలూరి. ఇవాళ అదే దేశం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో పారదర్శకత, అభివృద్ధి, ప్రజల హక్కుల పరిరక్షణ దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లను అధిగమించి భారత్ నాలుగవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని తెలిపారు. ఎమర్జెన్సీ ఒక హెచ్చరిక. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు ప్రజల్లో చైతన్యం ఎంతో అవసరం, అని ఏలూరి అన్నారు. గతానికి బుద్ధి, భవిష్యత్తుకు బలమిచ్చే ఆత్మపరిశీలన ఇది. అలాంటి అరాచకాలను మళ్లీ తలపెట్టే పార్టీలు, నాయకులను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

## మార్కాపురంలో పొలం పిలుస్తుంది

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులుకువిత్తనాలను ఏవిధంగా విత్తుకోవాలి,వేసినటువంటి పైరు కు సకాలంలో ఇన్సూరెన్స్ ఏ విధంగా ప్రీమియం చెల్లించాలి వేసుకోబోయే పైరులో ఎటువంటి మెళుకువలు మరియు, తగు జాగ్రత్తలు తీసుకోవాలని మార్కాపురం వ్యవసాయ అధికారి బుజ్జి భాయ్ తెలిపారుమంగళ వారం మండలంలోని తిప్పయాపాలెం, చింతకుంట గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం భాగంగా మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమంలో ఏ . ఓ బుజ్జి బాయ్ మాట్లాడుతూ కౌలుకు సాగుచేసేటువంటి రైతు సోదరులు వి ర్ ఓ ని సంప్రదించి కౌలు పత్రం తీసుకోవలెను అని అన్నారుమరియు చింతకుంట లోని అనిల్ ఫర్టిలైజర్ షాపు మరియు జై కిసాన్ ఆగ్రో ఏజెన్సీ షాపు లని తనిఖీలు చేసి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తిప్పా యపాలెం విఎఎ శివ శంకర్ నాయక్, చింతకుంట విఎఎ వెంకటేశ్వర రెడ్డిమరియు ఆయా గ్రామాల్లో రైతులు పాల్గొన్నారు.

## రాజీవ్ కాలనీలో నీటి సమస్య వెంటనే పరిష్కరించండి

### బిజెపి.పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు. డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా 11 సంవత్సరాల సుపరిపాలనలో భాగంగా పట్టణంలోని కొండారెడ్డి కాలనీ వెనకవైపు ఉన్న రాజీవ్ కాలనీ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా బిజెపి నాయకులు. మా కాలనీలో ప్రధానంగా నీటి సమస్య ఉంది చెప్పిన కాలనీవాసులు. తక్షణమే మున్సిపల్ అధికారులుతో మాట్లాడి మునిసిపల్ కమిషనర్సంప్రదించి మీ సమస్యను తొందర్లోనే పరిష్కారం చేస్తాము అని కాలనీ వాసులతో అనడం జరిగిందికార్యక్రమంలో పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాన్ని చూపుతానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ గోళ్ళ సతీష్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్ సోషల్ మీడియా ఇంచార్జ్ దోగ్పర్తి రమేష్ బిజెపి నాయకులు. గురుమూర్తి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి చైతన్య హై స్కూలులి విద్యార్థిని కి త్రిబుల్ ఐటీ లో సీటు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లో స్థానిక జవహర్ నగర్ కాలనీ లో శ్రీ సాయి చైతన్య హై స్కూలు విద్యార్థిని ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో జి కౌసల్యత్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం పాఠశాలకు గర్వకారణం అని పాఠశాల సెక్రెటరీ %డ% ప్రిన్సిపాల్ ఎమ్. శ్రీనివాసరావు మరియు కరస్పాండెంట్ ఎమ్. చంద్రశేఖర్ అన్నారు. త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన మా విద్యార్థిని జి. కౌసల్య బాయ్ ని అభినందిస్తూప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ నెలలో ఒంగోలు లో జరిగిన ప్రతిభ అవార్డు కార్యక్రమం లో మా విద్యార్థిని ప్రతిభ అవార్డు అందుకోవడం జరిగింది.. ఇష్టపడి చదివితే ఫలితం ఉంటుందని ఇకపైన కూడా బాగా కష్టపడి అనుకున్న గమ్యం చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఇప్పుడు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను కూడా మీరు ఇంతకన్నా బాగా కష్టపడి మన పాఠశాల నుండి ఎక్కువమంది త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించాలని అందుకు తగిన విధంగా ఇప్పటినుంచే కృషి చేయాలని చెప్పారు. మిగిలినపాఠశాలసిబ్బంది ఆ విద్యార్థిని నిఅభినందించారు. వాళ్ళ తల్లిదండ్రులను కూడా7 అభినందించారు

## యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దు అని, యువత భవిషత్తు చీకటి చేస్తున్న డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు అని, డ్రగ్స్ కేసుల్లో విద్యార్థులు, యువత ఇరుకోవద్దు అని ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడానికి స్తానిక పోలీసుల ఆద్వర్యంలో రేఖపల్లి జంక్షన్ వద్ద ఫ్లెక్సీలు, ప్రచార కరపత్రాలతో స్థానిక ప్రజలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కక్షదారులు రాజీమార్గం ద్వారా లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

### జులై 5 వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ తరఫున మార్కాపురం కోర్టుల పరిధిలోని ఆరు మండలాల పోలీస్ అధికారులకు సమీక్ష సమావేశం జరిగినది . ఈ సమావేశమునకు ముఖ్య అధ్యక్షులు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి యం. బాలాజీ మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టవలసినదిగా తెలియజేశారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు కక్షలు వీడి సామరస్య పూర్వకముగా తమ కేసులను రాజీ చేసుకుని, పల్లెలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పవలసిన ఆవశ్యకతను తెలియజేశారు. హెల్మెట్లు తప్పనిసరిగా వాడవలసినదిగా ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించవలసినదిగా తెలియజేశారు. ఇరు పార్టీలు పరస్పరం ఒకరి మీద మరొకరు ఆవేశంలో పెట్టుకున్న కేసులను రాజీ చేయడానికి ఈ జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు .ఎక్కువ క్రిమినల్ కేసులు రాజీ చేయడం ద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని కావున, కక్షిదారులు ఈ అవకాశమును వినియోగించుకుని తమ తమ కేసులను రాజీ చేసుకోవలసినదిగా తెలియజేశారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు,బ్యాంకుల ప్రీ లిటిగేషన్ కేసులు మరియు బిఎస్ఎన్ఎల్ ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించు కోవలసినదిగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణము. త్రిపురాంతకం. వై పాలెం ఇన్స్పెక్టర్లు అలాగే ఆరు మండలాల సబ్ ఇన్స్పెక్టర్లు మరియు కోర్టు %అ%కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక..!

- రానున్న ఐదేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తిరుపతి..
- స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్లతో సమావేశమైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

ప్రజాభూమి, చంద్రగిరి :



రానున్న ఐదేళ్లలో తిరుపతి జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. తిరుపతి జిల్లా అభివృద్ధిపై విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయం ప్రొఫెసర్లతో మంగళవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తుడా చేపడుతున్న ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను తెలియజేశారు. భవిష్యత్తులో తిరుపతి జిల్లా వ్యాప్తంగా తుడా చేపట్టదలచిన ప్రాజెక్టులను వివరించారు. తుడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లను కోరారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ తుడాభివృద్ధిలో తాము భాగస్వామ్యం అవుతామని తుడాకు కావలసిన సహాయ సహకారాలను తమ విద్యాలయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ రైల్వేస్టేషన్లు, జాతీయ రహదారులు, సముద్ర మార్గం కూడా ఉందని వీటిని సద్వినియోగం చేసుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తిరుపతి జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలియజేశారు. అంతకు మునుపు విద్యాలయం ప్రొఫెసర్లు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని సాధనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిస్ట్రక్చర్ విద్యాలయం ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అయోన్,ఆర్కిస్ట్రక్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, ప్రణాళిక విభాగాధిపతి డాక్టర్ ప్రశాంత్ వర్ధన్, అర్బన్ డిజైన్ కోఆర్డినేటర్ డాక్టర్ కార్తీక్, స్కాలర్ సుమంత్ అధికారులు పాల్గొన్నారు.

## ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదనే తల్లికి వందనం.ఎమ్మెల్యే సతీమణి కందుల వసంత లక్ష్మి..

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రతి పేద విద్యార్థి చదువుకునేందుకు పేదరికం అడ్డు రాకూడదనే ఉద్దేశంతో తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టి మహిళల మోకాల్లో సంతోషాన్ని నింపిన చంద్రబాబు నాయుడు కు పాలాభిషేకం చేయడం ఎంతో సంతోషంగా ఉందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని 34 వనాలుగవ వార్డు నందు టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ చిలకపాటి చిన్న ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాల (లూథరన్) నందు నిర్వహించిన సీఎం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో ఆమె ముఖ్యాతిథిగా పాల్గొని తల్లికి వందనం పొందిన తల్లులు విద్యార్థులతో కలిసి ఆమె కేక్ కట్ చేసి, అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 34 వ వార్డు కౌన్సిలర్ చిలకపాటి భవాని, మాజీ కౌన్సిలర్ చెవుల రంగయ్య,టౌన్ మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు పూసల లక్ష్మీదేవి, సెక్రటరీ పఠాన్ భాను, విద్యార్థి తల్లులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసమే జగన్ పరామర్శలు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ..!

ప్రజాభూమి,చంద్రగిరి:(తిరుపతి)




రాజకీయ లబ్ది కోసం జగన్మోహన్ రెడ్డి మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. అల్లరి మూకల జేజేల కోసం తన కారు కింద పడి కార్యకర్త ప్రాణాలు పోతున్నా పక్కకు లాగి పడేసి సింగయ్య చావుకు జగన్మోహన్ రెడ్డి కారకుడైయ్యారని ఆయన తన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో విమర్శించారు. సింగయ్య కుంటుంబాన్ని పరామర్శించక పోవడంతోపాటు మరో కార్యకర్త గుండెపోటుతో మృతి చెందితే పట్టించుకోని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తల ప్రాణాలకు విలువ ఇవ్వని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన విమర్శించారు. పరామర్శకు వెళ్ళే ముందు పోలీసుల సూచనలను జగన్ పక్కన పెట్టి బలప్రదర్శనకు దిగుతుండటంతో కార్యకర్తల ప్రాణాలు పోతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి, ఆయన అనుచరుల నుంచి ప్రజలకు భద్రత అవసరమని ఆయన చెప్పారు. ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు ఇష్టానుసారం వ్యవహరిస్తే తొక్కినారతీస్తామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హెచ్చరించారని ఆయన గుర్తు చేశారు.

**ఉనికి కోసమే కరుణాకర్ రెడ్డి విమర్శలు: ఆరణి శ్రీనివాసులు..**

తాను కానీ, ఎన్డీఏ కూటమి నాయకులు కబ్జాలకు, దౌర్జన్యాలకు పాల్పడి ఉంటే మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నిరూపించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సవాల్ విసిరారు. కేవలం తన ఉనికిని కాపాడుకునేందుకే కరుణాకర్ రెడ్డి టిటిడిపైనా, ఎన్డీఏ కూటమిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైన్ షాపులు గత ప్రభుత్వ హయాంలో 24గంటలు ఓపెన్ చేసి నాసిరకం మద్యం అమ్మిన చరిత్ర కరుణాకర్ రెడ్డి మరిచిపోయినా ప్రజలు మరిచి పోలేదని ఆయన అన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిపాలన భవనం పెండింగ్ పనుల పూర్తికి చాణిక్య లాడ్జీ స్థలాన్ని అమ్మాలని ఎవరికీ లేదన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై కమిటీ వేసి ఆ కమిటీ సూచన మేరకు నిర్ణయం తీసుకుంటామని చెబితే వైసిపి కార్పోరేటర్లే బల్లలు చరిచి మద్దతు ఇచ్చారని ఆయన చెప్పారు. వైసిపి కార్పోరేటర్లకు తాను వత్తాసు పలక లేదన్నారు. కరుణాకర్ రెడ్డి వైఖరితోనే వైసిపి కార్పోరేటర్లు జనసేన, టిడిపిలోకి వచ్చారని ఆయన తెలిపారు. టౌన్ బ్యాంక్ లో జరిగిన అక్రమాలపై అధికారుల కమిటీ విచారణ చేపట్టిందని, కొందరు డైరక్టర్లు అప్రూవర్స్ గా మారి నిజాలు చెప్పారని ఆయన చెప్పారు. త్వరలోనే బ్యాంక్ డబ్బు దోచుకున్నావాళ్ళు శిక్షను అనుభవిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, బాబ్జీ, మునస్వామి, ఆకేపాటి సుభాషిణి, అనీల్ రాయల్, హేమకుమార్, వెంకటేష్, జానకిరామ్, పగడాల మురళీ, రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు ఎంపీలు సిఫార్సులు లేఖలు లేకుండానే తిరుమలలో విఐపి దర్శనం..!

ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుమల)

తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం పొందడం అంత సులభం కాదు. విఐపి బ్రేక్ దర్శనం పొందాలంటే సాధారణంగా రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, క్రీడా ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారం ఈ బ్రేక్ దర్శనం కల్పిస్తుంటారు. అయితే సాధారణ భక్తులు కూడా వీఐపీ బ్రేక్ దర్శనం పొందే అవకాశం ఉంది. దీని కోసం ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం. తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటుచేసిన శ్రీవాణి ట్రస్ట్ విరాళం ద్వారా కూడా వీఐపీ బ్రేక్ దర్శనం పొందే అవకాశం ఉంది. శ్రీవాణి ట్రస్ట్ లో కనీసం పదివేల రూపాయలు విరాళంగా ఇవ్వడం ద్వారా వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లను పొందే అవకాశం ఉంటుంది. ఈ విరాళాన్ని టిటిడి అభివృద్ధి కోసం ఉపయోగిస్తారు. అయితే అందుకు బదులుగా దాతలకు విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. టీటీడీ శ్రీవాణి ట్రస్టు విరాళం ఇచ్చేందుకు కనీసం విరాళం రూ. 10,000గా నిర్ణయించారు. దీనిని రెండు పద్ధతుల్లో టీటీడీకి చేరవేయవచ్చు. మొదట ఆన్లైన్ ద్వారా శ్రీవాణి ట్రస్టుకు విరాళం ఎలా ఇవ్వాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**ముందుగా టిటిడి అధికారిక వెబ్ సైట్ విజిట్ చేయాల్సి ఉంటుంది.,**

అనంతరం రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఇందులో మీ పేరు వివరాలు ఫోన్ నెంబర్ ఇతర వివరాలు నింపాల్సి ఉంటుంది.

ఇప్పుడు టీటీడీ వెబ్ సైట్ లో శ్రీవాణి ట్రస్ట్ విభాగం వెతికి దాని క్లిక్ చేయడం వల్ల ప్రత్యేక పేజీ ఓపెన్ అవుతుంది.

. ఇప్పుడు శ్రీవాణి ట్రస్టులో సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేసిన అనంతరం కనీస విరాళం పదివేల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది.

ఈ విరాళం ఆన్ లైన్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించవచ్చు. విరాళం చెల్లించిన తర్వాత వీఐపీ బ్రేక్ దర్శనం బుక్ చేసుకునే అవకాశం లభిస్తుంది.

. ఇప్పుడు మీకు నచ్చిన తేదీ బట్టి బుకింగ్ చేసుకోవచ్చు.

శ్రీవాణి ట్రస్ట్ కింద బుక్ చేసుకున్న వారికి ప్రతిరోజు వీఐపీ బ్లాక్ దర్శనం కోట విడుదల చేస్తారు.

### ఆఫ్ లైన్ ద్వారా ఎలా బుక్ చేసుకోవాలి..

ఇప్పుడు ఆన్లైన్ ద్వారా మాత్రమే కాకుండా ఆఫ్ లైన్ ప్రక్రియ ద్వారా కూడా శ్రీవాణి ట్రస్టు విరాళం అందించవచ్చు. దీనికోసం మీ నగరంలోని టీటీడీ కార్యాలయానికి వెళ్లి శ్రీవాణి ట్రస్ట్ కు విరాళం అందించవచ్చు. అనంతరం మీకు విరాళానికి సంబంధించిన రసీదు అలాగే వీఐపీ దర్శనం టోకెన్ అందజేస్తారు. అనంతరం మీరు విఐపి దర్శనం స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు.

### ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి..

ాా ఈ శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనం కనీసం నెల నుంచి రెండు నెలల ముందు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రతినెల ఆన్లైన్ ద్వారా కోట విడుదల చేస్తారు. దీని ప్రకారం ఈ బుకింగ్ జరపాల్సి ఉంటుంది.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677